
RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 263 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 31, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## జాతీయ వాదం పేరుతో నిజాలు దాచలేరు

### అదానీ గ్రూప్ ఆరోపణలను తిప్పికొట్టిన హిండెన్‌బర్గ్




**న్యూఢిల్లీ,జనవరి30(ప్రజామంటలు):** తమ నివేదికను భారతదేశంపై దాడిగా అదానీ గ్రూప్ పేర్కొనడాన్ని సోమవారం హిండెన్‌బర్గ్ తిరస్కరించింది. జాతీయవాదం పేరుతో మోసాన్ని కప్పిపుచ్చలేమని తెలిపింది. హిండెన్ బర్గ్ నివేదికకు ప్రతి స్పందనగా ఆదివారం అదానీ గ్రూప్ 413 పేజీల ప్రతిస్పందనను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ ప్రతిస్పందనపై మిగతా... 2లో



## నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు



- ఉభయసభలను ఉద్దేశించిన రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- రాష్ట్రపతి సమావేశాన్ని బహిష్కరించనున్న బిఆర్ఎస్
- అస్త్రశస్త్రాలతో సిద్ధం అవుతున్న విపక్షాలు

**న్యూఢిల్లీ,జనవరి30(ప్రజామంటలు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు సర్వం సిద్ధం అయ్యింది. మంగళవారం నుంచి బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఉబయ సభలను ఉద్దేశించి తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిచనున్నారు. ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడం ముర్ముకు ఇదే తొలిసారి కావడం విశేషం. 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు ముందు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టబోయే చివరి బడ్జెట్ ఇదేకానుంది. అందుకే సమావేశాలు సజావుగా సాగేలాకేంద్రం మిగతా... 2లో

## పిటిషన్ వెనక్కి...

- గవర్నర్ విషయంలో వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- బడ్జెట్‌పై వేసిన పిటిషన్ వెనక్కి తీసుకున్న సర్కార్
- గవర్నర్ బడ్జెట్ ప్రసంగం ఉంటుందని హైకోర్టుకు వెల్లడి
- గవర్నర్‌ను విమర్శించకుండా చూస్తామని వెల్లడి

**హైదరాబాద్,జనవరి30(ప్రజామంటలు):** గవర్నర్‌తో పోరు కీలక మలుపు తిరిగింది. గవ్నర్ వ్యవస్థను దునుమాడుతూ వచ్చిన కెసిఆర్ సర్కార్ ఇప్పుడు రాజ్యాంగానికి తలొగ్గారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ బడ్జెట్ ఆమోదించడం లేదంటూ హైకోర్ట్ లో వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను అనూహ్యంగా వెనక్కి తీసుకున్నారు. అంతేగాకుండా బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని ప్రభుత్వం తరపు న్యాయవాది దుష్యంత్ ధవే హైకోర్టుకు తెలిపారు. గవర్నర్ ప్రసంగంతోనే సమావేశాలు ప్రారంభమవుతాయన్నారు. గవర్నర్‌ను విమర్శించొద్దని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.. గవర్నర్ కూడా తన రాజ్యాంగ బద్ధమైన విధులు నిర్వహిస్తారని గవర్నర్ తరపు లాయర్ కోర్టుకు తెలిపారు. బడ్జెట్ ఆమోదంపై గవర్నర్ తమిళి సై అనుమతి మిగతా... 2లో

### 3న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం

- 6న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం
- తాజా పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ యోచన
- అసెంబ్లీ సమావేశాల ఖరారుపై ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్,జనవరి30(ప్రజామంటలు):** తాజా పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మార్పు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. వాస్తానికి ఫిబ్రవరి 3న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినా ప్రస్తుతం షెడ్యూల్ మారే అవకాశాలు ఉన్నాయి. 3న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ప్రారంభించి. ఆరోజు ఉభయ సభలన మిగతా... 2లో



## నీటిరంగంలో విప్లవం సాధించాం

- నాలుగేండ్లలోనే కాళేశ్వరం పూర్తి చేశాం
- ఇంటింటికీ మంచినీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- 450 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ అండ్ లాజిస్టిక్స్ ఫెసిలిటీ ఐటీసిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్
- మెదక్ జిల్లా మనోహరబాద్‌లో ఐటిసి ఉత్పత్తుల తయారీ పరిశ్రమను ప్రారంభించిన కెటిఆర్

**మెదక్, జనవరి 30,(ప్రజామంటలు):** ఐటీసీ యొక్క అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ అండ్ లాజిస్టిక్స్ ఫెసిలిటీ ని 450 కోట్ల రూపాయల వ్యయంతో తెలంగాణలోని మెదక్ జిల్లా మనోహరబాద్ వద్ద ఐటీసీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ పురి సమక్షంలో తెలంగాణా రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఐటీ, ఈ అండ్ సీ, పురపాలక పరిపాలన మరియు నగరాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మిగతా... 2లో

## ఫిబ్రవరి 2 నుంచి సమతాకుంభ్

- పదిరోజులపాటు బ్రహ్మోత్సవాలు
- పద్మభూషణ్ రావడం ఆనందదాయకం: చినజీయర్ స్వామి



**హైదరాబాద్,జనవరి30(ప్రజామంటలు):** తన మేధస్సుతో ఎన్నో సంస్కరణ తీసుకొొచ్చిన ఘనుడు రామానుజా చార్యులు అని చిన్నజీయర్ స్వామి అన్నారు.సోమవారం మీడియాతో మాట్లాడుతూ రామానుజచార్య మహామూర్తిని ఆవిష్కరించుకుని సంవత్సరం అవుతుందని చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. ఫిబ్రవరి 2వ తేదిన సమతా మూర్తి మొదటి వార్షికోత్సవం మొదలు కాబోతుందని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది సమతా కుంభ్ పేరుతో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అన్నారు. హరిజనులు, దళితులకు సైతం ఆలయాల్లో సేవ చేసు అవకాశానికి కారణం రామానుజాచార్యులని చిన్నజియర్ అన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 12 వరకు శ్రీ రామానుజాచార్య 108 దివ్య దేశాల బ్రహ్మోత్సవాలు, ముచ్చింతల్ లోని శ్రీ రామనగరంలో 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. పద్మభూషణ్ మిగతా... 2లో

## గవర్నర్‌ను బద్నాం చేస్తున్నారు

### తెలంగాణను సొంత జాగీర్‌లా పాలిస్తున్నారు

- గవర్నర్‌ను అడుగడుగునా అవమానించే చర్యలు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,జనవరి30(ప్రజామంటలు):** కేసీఆర్ కుటుంబం తెలంగాణకు రాజులాగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్ర గవర్నర్‌ను బద్నాం చేస్తున్నారని.. అసెంబ్లీ సమావేశాలకు గవర్నర్‌ను పిలిస్తే కేసీఆర్‌కు వచ్చిన ఇబ్బందేంటని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ విషయంలో హైకోర్టు అనేకసార్లు మొట్టికాయలు వేసినా కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అలాగే వ్యవహరిస్తోందని అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు సమయం ఉన్నప్పటికీ.. కావాలనే కోర్టుకు వెళ్లిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల మిగతా... 2లో





## రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న గవర్నర్

- రాజ్యాంగ విలువలు కాపాడుకోవడం మన బాధ్యత
- గాంధీ వర్ధంతి సభలో స్పీకర్ పోచారం, మండలి ఛైర్మన్ గుత్తా

**హైదరాబాద్,జనవరి30(ప్రజామంటలు):** వక్రబుద్ధితో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని గవర్నర్ తీరుపై మండలి ఛైర్మన్ గుత్తి సుకేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డలు విమర్శలు గుప్పించారు. రాజ్యాంగ పదవిలో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మిగతా... 2లో

## కృష్ణా జలాల్లో రాష్ట్రానికి అన్యాయం

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో కోదండరాం

**న్యూఢిల్లీ,జనవరి30(ప్రజామంటలు):** కృష్ణా జలాల్లో రాష్ట్రానికి సరైన న్యాయం జరగడంలేదని కోదండరాం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడీని అరికట్టాల న్నారు. రాష్ట్రం ఏర్పడి 8 ఏళ్లైనా నీటి వాటాలు మిగతా... 2లో

## ముందు రెడ్ల గొయ్యి... వెనక వైశ్యుల నుయ్యి






### జనగామ మున్సిపల్ విందు రాజ'కయ్యం'

**హైదారాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** జనగామ రాజకీయలలో కొత్త రాజకీయ క్రీడాకు భారస అధిష్టాన వర్గం తెరలేపిందని, దానికి మున్సిపాల్ చైర్పర్సన్ పదవిని వేధికగా చేసుకొొన్నట్లు ప్రచారం జరుగుతుంది. స్థానిక శాసన సభ్యునికి కాకుండా, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో, ఎవరిది పై చేయి కానుందనే ప్రశ్న మిగతా... 5లో






## పెషావర్‌లో ఆత్మాహుతి దాడి

- మసీదులో పేల్చుకున్న బాంబర్
- 28 మంది మృతి..150మందికి గాయాలు

**ఇస్లామాబాద్,జనవరి30(ప్రజామంటలు):** పాకిస్థాన్‌లోని పెషావర్‌లో భారీ పేలుడు జరిగింది. ఓ మసీదులో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో ఇప్పటివరకు 28 మంది మృతి చెందారు. 150 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో 25 మంది పోలీసులు కూడా ఉన్నట్లు తెలిసింది. స్థానికంగా ఉన్న మసీదులో ప్రార్ధనల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. అదే సమయంలో మిగతా... 2లో

### ప్రజానాడి




## యాత్ర లక్ష్యం.. నెరవేరింది...

- ప్రజల సమస్యలను కళ్లారా చూశాను
- జోడో యాత్ర ఎన్నో పాఠాలు నేర్పింది
- ముగింపు సభలో రాహుల్ ప్రసంగం

**శ్రీనగర్,జనవరి30(ప్రజామంటలు):** భారత్ జోడో యాత్ర లక్ష్యం నెరవేరిం దని కాంగ్రెస్ నేతల రాహుల్ గాంధీ అన్నారు. జోడో యాత్ర ఊహించిన దానికంటే విజయవంతమైందన్నారు. అన్నివర్గాల ప్రజల కష్టాలను దగ్గరుండి తెలుసుకున్నారు. ఓ దశలో యాత్ర కొనసాగిస్తానా అన్న భయం కూడా వేసిందన్నారు. అయితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మోడీ సర్కార్‌కు కనబడడం లేదన్నారు. జోడో యాత్ర నాకెన్నో పాఠాలు నేర్పిందన్నారు. భారత్ జోడో యాత్ర ముగిసింది. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సభను శ్రీనగర్‌లో నిర్వహించారు. అక్కడ తన సోదరి ప్రియాంకతో కలిసి మంచులో ఆటలాడుతూ రాహుల్ చాలా సందడిగా గడిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 145 రోజుల పాటు జోడో యాత్ర సాగిందన్నారు. ప్రజల సహకారం చూసి కన్నీళ్లు పెట్టుకున్నానని రాహుల్ పేర్కొన్నారు. ప్రజల సహకారం లేనిది ఏ పని ముందుకు సాగదన్నారు. మిగతా... 2లో



# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న గవర్నర్

**మొదటి పేజీ తరువాయి..**

శాసన మండలి, శాసన సభ, గవర్నర్ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా శాసనసభలో వారు నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ



రాజ్యాంగాబద్ధంగా వ్యవహరిం చాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌కు ఆమోదం తెలకపోవడంతో తెలంగాణ గవర్నర్ తమిళి సై తీరుపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. అయితే అన్నీ సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వాళ్లు జాగ్రత్తగా ఉండాలని గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలని చెప్పారు. వక్రబుద్ధితో ఆలోచన చేసే వాళ్లకు మంచిబుద్ధి కలగాలన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని ఆరోపించారు. శాంతి, సామరస్యంతోనే గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గాంధీ చెప్పిన పద్ధతులను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. మానవ వనరులు వినియోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. పేదలకు మాటలతోనే కాకుండా చేతలతో సాయం చేయాలన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం కేసీఆర్ మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణను అనుసరిస్తున్నాయని చెప్పారు. కేంద్రం కొన్ని విషయాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ వాస్తవాలను దాచలేకపోతున్నదని తెలిపారు. దేశంలోని సమాఖ్య వ్యవస్థ, లౌకిక విధానాన్ని కాపాడు కోవాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులు రాజ్యాంగానికి ఆటంకం కలిగిస్తున్నాయని చెప్పారు. ధనికుల ధనాన్ని పేదలకు పంచిపెడతాం అనే వ్యాఖ్యలు మాటలకు మాత్రమే పరిమితం కావొద్దని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, అహంకార ధోరణితో ఉండొద్దని మహాత్మా గాంధీ అనేవారని చెప్పారు. ప్రభుత్వాలు మారడం కాదు..ప్రజల బతుకులు మారాల న్నారు. వరుసగా రెండోసారి తన ప్రసంగం లేకుండానే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఏర్పాటు చేస్తే బడ్జెట్‌కు ఎట్లా ఆమోదం తెలపాలని ప్రశ్నిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై లేఖ రాసినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ, కౌన్సిల్ జాయింట్ సెషన్‌ను ఎందుకు నిర్వహించడం లేదని గవర్నర్ లేఖలో ప్రశ్నించారు. మరోవైపు.. సమా వేశాలకు సమయందగ్గర పడుతుండటం, బడ్జెట్‌కు గవర్నర్ ఆమోదం లభించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.

# పిటిషన్ వెనక్కి...

**మొదటి పేజీ తరువాయి..**

తెలపకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. లంచ్ మోషన్ కు అనుమతించాలని అడ్వకేట్ జనరల్ హైకోర్టును కోరారు. 'లంచ్ మోషన్' మెన్షన్ చేసిన సందర్భంలో న్యాయస్థానం కీలక వాఖ్య చేసింది. 'ఇందులో న్యాయ వ్యవస్థ ఎలా జోక్యం చేసుకుంటుంది' అని వ్యాఖ్యానించింది. లంచ్ మోషన్ అనుమతిస్తే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అడ్వకేట్ జనరల్ చెప్పడంతో అందుకు బెంచ్ అంగీకరించింది. ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతోటే మొదలౌతాయని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో తెలిపింది. దీనికి సంబంధించి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను ఉప సంహరించుకుంది. గవర్నర్‌ను విమర్శించ వద్దన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నని ప్రభుత్వం తరపు న్యాయవాది దుష్యంత్ దవే తెలిపారు. హైకోర్టు సూచనతో ప్రభుత్వ న్యాయవాది, గవర్నర్ న్యాయవాది చర్చించు కుని ఈ నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, ప్రభుత్వానికి మధ్య దూరం పెరగడంతో గవర్నర్ చర్యలపై ప్రభుత్వం ఏకంగా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రబడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ నుంచి అనుమతి రాకపోవడమే సర్కారు నిర్ణయానికి కారణమైంది. రాష్ట్ర శాసనసభ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 3న బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉన్నందున.. అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది. అయితే గవర్నర్ తమిళిసై మాత్రం ఇప్పటికీ అనుమతి తెలపలేదు. పైగా గవర్నర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఒక రిటర్న్ కమ్యూనికేషన్ వెళ్లింది. బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేముందు గవర్నర్ ప్రసంగం ఉంటుం దని, అందుకు సంబంధించిన కాపీ తమకు పంపారా? లేదా? అని గవర్నర్ కార్యాలయం సర్కారును కోరింది. దీనిపై ప్రభుత్వం స్పందించలేదు. దాంతో గవర్నర్ కూడా అనుమతి విషయంలో నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు ఫిబ్రవరి 3 సమీపిస్తుండటంతో సర్కారు ఉక్కిరిబిక్కిరి అయ్యింది. చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను అందుకోసం రంగంలోకి దించింది. ప్రజాపద్దును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు తక్షణమే అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరాలని కోర్టు మెట్లెక్కింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 202 ప్రకారం బ్జడెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదం తెలపాల్సివుంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో తామే రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ..గవర్నర్‌ను దోషజగా నిలబెట్టాలనుకోవడం బెడిసి కొట్టేలా ఉందని భావించిన ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇప్పుడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుంది కనుక సమావేశాల షెడ్యూల్ సవరించాల్సి ఉంటుంది. తొలిరోజు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తరవాతే బడ్జెట్ ప్రసంగం ఉంటుంది.

# పెషావర్‌లో ఆత్మాహుతి దాడి

**మొదటి పేజీ తరువాయి..**

మసీదు ప్రాంతంలో భారీ పేలుడు జరగడంతో సమీపంలోని ఓ భవనంలోని ఒక భాగం కూలిపోయింది. చాలామంది ఈ శకలాల కింద చిక్కుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఇక ప్రమాదం జరిగిన సమయంలో మసీదులో 260 మంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మాహుతి దాడి చేసిన వ్యక్తి ప్రార్థన సమయంలో మసీదులోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ముందుగా తనను తాను పేల్చుకోవడంతోనే.. అక్కడున్న ప్రజలంతా గాయపడ్డారని తెలిపారు. క్షతగాత్రులను పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పోలీస్ లైన్స్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ దాడిలో 28 మందికిపైగా మృతి చెందగా.. సుమారు 150 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో పేలుడు జరిగినట్లు పోలీసులు, స్థానికులు చెబుతున్నారు. మసీదులో ఓ వ్యక్తి తనతంట తాను పేల్చుకున్నట్లు భావిస్తున్నారు. తొలి వరుసలో ఉన్న వ్యక్తి ఆత్మాహుతికి పాల్పడినట్లు అంచనా వేస్తున్నారు. జోర్ ప్రార్థనలు జరుగుతున్న సమయంలో దాడి జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని పోలీసులు సీజ్ చేశారు. కేవలం అంబులెన్స్‌లను మాత్రమే అనుమతిస్తున్నారు. పేలుడు ధాటికి భవనం పూర్తిగా దెబ్బతిందని.. భవనం కొంత భాగం కుప్పకూలిపోగా ఆ శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## భారత్ జోడో యాత్ర లక్ష్యం..
# నెరవేరింది...

**మొదటి పేజీ తరువాయి..**

కశ్మీర్ ప్రజలకు దేశమంతా అండగా ఉందన్నారు. కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 7న రాహుల్ పాదయాత్ర కన్యాకుమారిలో ప్రారంభమైంది. సుమారు 5 నెలలపాటు 4 వేల కి.మీ మేర ఈ యాత్ర కొనసాగింది. ఇక జనవరి 30న కశ్మీర్‌లో ముగింపు సభ జరిగింది. 'మిలే కదం.. జుడే వతన్ అనే నినాదంతో ఈ యాత్ర ప్రారంభమైంది. 12 రాష్ట్రాల్లో రాహుల్ యాత్ర సాగింది. అడుగడునా రాహుల్‌కు ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. కశ్మీర్‌లోని లాల్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురవేయడంతో ఈ యాత్రకు ముగింపు పలికినట్లయ్యింది. 145 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగింది. సుమారు ఐదు నెలలపాటు కొనసాగిన పాదయాత్రలో వివాదాలకు కొదువేం లేదు. చివరికి ఆయన ధరించిన టీ షర్ట్ కూడా వివాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. ముఖ్యంగా రాహుల్ గాంధీ రూ.41వేల విలువచేసే టీ షర్టుపై యాత్ర ఆరంభంలోనే భాజపా తీవ్ర విమర్శలు చేసింది. వీర్ సావర్కర్, కొవిడ్ నిబంధనలు వంటి అంశాలన్నీ చర్చనీయాంశమయ్యాయి. మరోవైపు ఈ పాదయాత్రలో రాహుల్ పెళ్లిపై ఎన్నోసార్లు ప్రశ్నలు సైతం తలెత్తాయి. అన్నిటికీ చాలా సరదాగా సమాధానాలిస్తూ వెళ్లారు. మొత్తానికి రాహుల్ పాదయాత్ర ఆయనకు మంచి మైలైజ్ తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ఇకపోతే హిమపాతం కారణంగా శ్రీనగర్ – జమ్మూ జాతీయ రహదారిని మూసివేయగా.. విమాన రాకపోకలకు కూడా అంతరాయం కలిగే అవకాశముంది. ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే రాహుల్ గాంధీ సభకు విపక్ష నేతలు రావడం అసాధ్యంగా కనిపిస్తోంది. పొగమంచు, నిరంతరంగా కురుస్తున్న హిమపాతం కారణంగా శ్రీనగర్‌కు వెళ్లే అన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని శ్రీనగర్ విమానాశ్రయ డైరెక్టర్ కుల్దీప్ సింగ్ రిషి ట్విట్టర్‌లో తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా విస్తారా ఎయిర్‌లైన్స్ ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు వెళ్లే రెండు విమానాలు రద్దు చేసింది. జమ్ములో నిర్వహిస్తున్న సభకు కాంగ్రెస్ 21 పార్టీలను ఆహ్వానించినట్టు తెలుస్తోంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా కొందరు హాజరుకావడం లేదని అధికార వర్గాలు తెలిపాయి. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, టీడీపీలు ఈ కార్యక్రమానికి ఇప్పటికే దూరంగా ఉన్నాయి.

## 3న అసెంబ్లీలో
# గవర్నర్ ప్రసంగం

**మొదటి పేజీ తరువాయి..**

ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. తరవాత 6న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. శాసనసభ, శాసన మండలి బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభమవుతాయని ప్రభుత్వం షెడ్యూల్ కూడా విడుదల చేశారు. అనూహ్య పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీని ప్రభుత్వం మార్చుకుంది. 3వ తేదీకి బదులు 6న బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి. నిజానికి డిసెంబరులో శీతాకాల సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచించింది. కానీ బీఆర్ఎస్‌ను విస్తరించే నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లడంతో సమావేశాలు జరగలేదు. వర్షాకాల సమావేశాలు సెప్టెంబరు 6, 12, 13 తేదీల్లో జరిగాయి. అప్పటి నుంచి ఆరు నెలల్లోపు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. కాగా, ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టనుంది. అందులో వచ్చే నిధులను పరిశీలించి, రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించింది. గత బడ్జెట్ సమావేశాలు కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే జరగడంతో రాద్ధాంతంగా మారింది. రాజ్‌భవన్, ముఖ్యమంత్రి కార్యాలయం మధ్య వివాదాన్ని రాజేసింది. ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించాల్సి ఉన్నందున.. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి అనుమతి ఇస్తున్నట్లు అప్పట్లో గవర్నర్ వెల్లడించారు. కానీ అంతకుముందు సమావేశాలకు కొనసాగింపుగానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తు న్నామని, ఈ దృష్ట్యా గవర్నర్ అనుమతి అవసరం లేదని, స్పీకర్ సమావేశాలను ప్రారంభించవచ్చంటూ అప్పట్లో ప్రభుత్వ వర్గాలు వివరణ ఇచ్చాయి. నిజానికి బడ్జెట్ సమావేశాలను గవర్నర్ ప్రారంభించడం సంప్రదాయం. ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభ్యులు మాట్లాడతారు. ఇలాంటి వ్యవహారం ఏమీ లేకుండానే బడ్జెట్ సమావేశాలను నిర్వహిస్తుండడం సర్వత్రా చర్చనీయంగా మారుతోంది. ఇకపోతే 3 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలంటూ గవర్నర్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆమోదం తెలపాల్సి ఉన్నందున అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది.



అయితే గవర్నర్ తమిళిసై మాత్రం అనుమతి తెలపలేదు. రాజ్‌భవన్ నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సోమవారం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తరపున వాదించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను రంగంలోకి దించింది. ప్రజాపద్దును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు తక్షణమే అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరాలనుకున్నారు. కానీ ఉన్నట్లుండి హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గవర్నర్‌ను విమర్శించొద్దన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని లాయర్ దుష్యంత్ దవే తెలిపారు. గతంలో రెండు సార్లు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. గవర్నర్ ప్రసంగం లేకుండాబడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని అనుకున్న ప్రభుత్వం మనసు మార్చుకుని.. ఈ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని ప్రకటించింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ తరపు న్యాయవాది దుష్యంత్ దవే హైకోర్టుకు వెల్లడించారు. దీంతో 3న గవర్నర్ ప్రసంగం ఉంటుంది. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం తరవాత 6న బడ్జెట్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు తేదీలను ఖరారు చేయనున్నారు.

# గవర్నర్‌ను బద్నాం చేస్తున్నారు

**మొదటి పేజీ తరువాయి..**

ఫైల్ ఎంతవరకు వచ్చిందో శాసనసభ స్పీకర్ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నా యని వాటిని పక్కనపెట్టి.. కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బండి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్ తీరుతో తెలంగాణలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని బండి సంజయ్ అన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ డీపీఆర్ ఇవ్వటం లేదని కేంద్రమే స్వయంగా చెబుతోందన్నారు. మరోవైపు ఎసై, కానిస్టేబుల్ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు తప్పులు తడకగా ఉన్నాయని విమర్శించారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఇప్పుడు ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందునే ఎంపీ అర్వింద్ పై ప్రభుత్వం కక్ష కట్టిందని బండి ఆరోపించారు. బీజేవైఎం అధ్యక్షుడు భానుప్రకాష్ పై పోలీసులే విచక్షణారహితంగా దాడి చేశారని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటోందన్న బండి సంజయ్.. ఎస్, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల కోసం బీజేపీ చాలా కాలం నుంచి ఉద్యమం చేస్తోందని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీజీపీ ఆఫీసుకు వెళ్తే బీజేపీ కార్యకర్తలపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో పోలీసుల దాడులు చాలా ఎక్కువయ్యాయని విమర్శించారు. పోలీసుల దాడిలో గాయాలపాలైన భానుప్రసాద్ కు ఆస్పత్రిలో రెండు రోజుల నుంచి ట్రీట్ మెంట్ జరుగుతోందని, ముఖ్యమంత్రి మూర్ఖంగా వ్యవహరిస్తున్నారన్గ ÷ర్ అయ్యారు బండి సంజయ్.. దేశంలో ఆర్మీ రిక్రూట్ మెంట్ కంటే ఎక్కువగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపి కలో కండిషన్స్ ఉన్నాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలో 20 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయి. తప్పులు చేసింది కేసీఆర్, అందుకు 2 లక్షల మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు రోడ్డున పడ్డారు. కేసీఆర్ ఎవరికి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదు. మంత్రులందరూ రబ్బరు స్టాంపు లుగా మారారు. కేసీఆర్ నిజాం రాజులా ప్రవర్తిస్తున్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు డీపీఆర్ ఇవ్వలేదన్న బండి సంజయ్.. ఎక్కడ ఏర్పాటు చెయ్యాలో కూడా చెప్పలేదన్నారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో సర్పంచ్ దంపతులు ఆత్మహత్యకు పాల్ప డ్డారని, సర్పంచుల నిధులన్నీ కేసీఆర్ దోచుకున్నారని తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. కేసీఆర్ కు దమ్ముంటే రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## నేటి నుంచి పార్లమెంట్
# సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి..**

విపక్షాలకు విజ్ఞప్తి చేసింది. పార్లమెంట్ సమావేశాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో మొదలుకానున్నాయి. ప్రసంగం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ఆర్థిక సర్వేను ప్రవేశ పెడతారు. ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఎన్నికలకు వెళ్లే ముందు ఇదే పూర్తిస్థాయి తుది బడ్జెట్ కావడంతో కేంద్రం తీసుకునే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇంధన ధరలు, గ్యాస్, ప్రయాణ ఛార్జీలు, ఎలక్ట్రిక్–ఎలక్ట్రానిక్ ఉపకరణాలు.. ఇలా ప్రతి వస్తువు ధరా సామాన్యులను అతలాకుతలం చేస్తోంది. దీనికితోడు రుణాలపై వడ్డీరేట్లు భారీగా పెరిగిపోయాయి. దీంతో ఈఎంఐ భారం పెరిగి చిరుద్యోగి కూడా చిక్కుల్లోపడ్డాడు. మరోవైపు గోరు చుట్టుపై రోకలి పోటులా ఇప్పుడు మాంద్యం భయాలు వెంటాతున్నాయి. భారీగా ఉద్యోగాలూ పోతున్నాయి. ఇలాంటప్పుడు ఖచ్చితంగా ప్రజలు బడ్జెట్ నుంచి ఎంతోకొంత ఉపశమనాన్ని ఆశిస్తారు. తానూ మధ్య తరగతి కుటుంబం నుంచే వచ్చానని చెప్పు కుంటున్న నిర్మలా సీతా రామన్ ఈసారి బడ్జెట్‌లో ఎలాంటి ఊరడింపులు ఇస్తారో అన్నది చూడాలి. విపక్షాలు సైతం అస్త్రశస్త్రాలతో సిద్ధం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ఏకి పారేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా ఎండగట్టనున్నాయి.

ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ అనుసరిం చాల్సిన వ్యూహాలపై నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. సీఎం కేసీఆర్ ఏ రోజు వ్యూహం ఆ రోజే ఖరారు చేయనున్నారు. ఈ సమావేశంలో బ్జడెట్‌లో కేటాయింపులు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, కేంద్రం నెరవేర్చని విభజన హామీలు సహా పలు అంశాలపై చర్చించారు.

# కృష్ణా జలాల్లో రాష్ట్రానికి అన్యాయం

**మొదటి పేజీ తరువాయి..**

తేల్చకపోవడం దురదృష్టకర మన్నారు. ట్రిబ్యునల్ వేసి రాష్ట్ర వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కోదండరాం మౌన దీక్ష చేశారు. విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యపై 150 మందితో గంటపాటు ఈ దీక్ష సాగించారు. కృష్ణా తీర ప్రాంతం 78శాతం తెలంగాణలో ఉందని.. కానీ రాష్ట్రానికి 299 టీఎంసీలు మాత్రమే కేటాయించారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో వరద జలాలపై ఆధారపడి ప్రాజెక్టులు నడుస్తున్నాయన్నారు.ప్రాజెక్టులకు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల 28 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఆగిపోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ ఆంధ్రాలో కూడా పోటీ చేస్తుంది కాబట్టి రాష్ట్ర సమస్యలపై పోరాటం చేయడంలేదని విమర్శించారు. మంగళవారం ఢిల్లీలోని కాన్సిట్యూషన్ క్లబ్‌లో కేసీఆర్ పాలనపై సెమినార్ నిర్వహిస్తు న్నట్లు వివరించారు. విభజన చట్టంలోన10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయని.. 9 ఏళ్లుగా వాటిపై దృష్టి పెట్టలేదని కోదండరాం విమర్శిం చారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయి తీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం అమలు కాలేదన్నారు.

## ఫిబ్రవరి 2 నుంచి
# సమతాకుంభ్

**మొదటి పేజీ తరువాయి..**

అవార్డు కోసం మీ పేరు సూచిస్తున్నారు మీకు ఏమైన అభ్యంతరమా అని అడిగాగా తనకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. పద్మభూషణ్ అవార్డు నేను కోరలేదు కానీ రావడం పట్ల సంతోషంగా ఉందని చిన్నజియర్ స్వామి అన్నారు. ప్రతి రాజకీయ పార్టీకి ఏదో ఒక సిద్ధాంతం ఉంటుందని.. దానికి అనుకూలంగానే పరిపాలన ఉంటుందని చినజీయర్ స్వామి అన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలిచినా ప్రజల రక్షణ కోసమే పరిపాలన సాగిస్తారని చెప్పారు. ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఎన్నికల తర్వాత రాజకీయాలు చేయడం ఆపేసి.. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తాయని.. కాని ప్రస్తుతం రాష్ట్రంలో అలాంటి వాతావరణం కనిపించడం లేదన్నారు. రాజకీయ పార్టీల నేతలు ప్రజల సమస్యలపై కాకుండా.. ఒకరిని ఒకరు దూషించుకోవడం పై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారని చినజీయర్ చెప్పారు. కేవలం ప్రజా సంక్షేమం కోసమే అన్ని రాజకీయ పార్టీలు పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

సమతా స్ఫూర్తి కేంద్రానికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సమతా కుంభ్ పేరుతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని చిన్న జీయర్ స్వామి తెలిపారు.

## జాతీయ వాదం పేరుతో..
# నిజాలు దాచలేరు

**మొదటి పేజీ తరువాయి..**

హిండెన్‌బర్గ్ ఘాటుగా స్పందించింది. కీలకమైన విషయాల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నిస్తున్న అదానీ గ్రూప్.. జాతీయవాద అంశాన్ని లేవ నెత్తుతోందని, భారత్‌పై దాడి చేసేందుకే తమ నివేదిక అన్నట్లు ప్రచారం చేస్తోందని పేర్కొంది. ఈ ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు పేర్కొంది. .భారత్ శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశమని, ఉత్తేజకరమైన భవిష్యత్తుతో అభివృద్ధి చెందుతున్న సూపర్‌పవర్ అని తాము విశ్వసిస్తున్నామని పేర్కొంది. అటువంటి దేశాన్ని అదానీ సంస్థ క్రమపద్ధతిలో దోచుకుంటూ జాతీయ వాదం పేరుతో భారతదేశ భవిష్యత్తును అడ్డుకుంటున్నదన్నది కూడా కాదనలేని సత్యమని తాము నమ్ముతున్నామని పేర్కొంది. కొన్ని దశాబ్దాలుగా అదానీ సంస్థ స్టాక్ మానిప్యులేషన్, అకౌంట్‌లలో మోసాలకు ప్పాడుతోందని గతంలో తాము ఇచ్చిన నివేదికకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. అదానీ సెక్యూరిటీలు, విదేశీ మారకపు చట్టాల ఉల్లం ఘనకు పాల్పడ్డారని పేర్కొంది. ప్రపంచంలోని అత్యంత సంపన్న వ్యక్తి మోసం చేసినప్పటికీ మోసంగానే పరిగణిస్తామని తెలిపింది. అదానీ సంస్థ విడుదల చేసిన 413 పేజీల ప్రతిస్పందనలో తమ నివేదికపై కేవలం 30




పేజీల్లో స్పందించిందని పేర్కొంది. మిగిలిన 330 పేజీల్లో కోర్టు రికార్డులు, వాటిలో 53 పేజీల్లో ఆర్థిక సమాచారం, మహిళా వ్యవస్థాపకత, సురక్షితమైన కూరగాయల ఉత్పత్తిని ఎలా ప్రోత్సహిస్తుందన్న అసం బద్ధమైన కార్పోరేట్ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని తెలిపింది. తమ నివేదికలో అదానీ గ్రూప్‌పై 88 నిర్దిష్ట ప్రశ్నలు సంధించగా, వాటిలో 62 ప్రశ్నలకు సమాధానమివ్వలేదని పేర్కొంది.

# గాంధీ ఆశయాలను ఆచరిద్దాం: కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,జనవరి30:** భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. 75 ఏండ్ల క్రితం స్వతంత్ర భారతదేశంలో ఇదే రోజున గాంధీని గాడ్సే చంపారని, అప్పుడే ఈ దేశంలో ఉగ్రవాదం తన క్రూర రూపాన్ని చూపిందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. గాంధీజీ 75వ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ ట్వీట్ చేస్తూ.. జాతిపిత సేవలను గుర్తు చేసుకున్నారు.

గాంధీ ఆశయాలను ఆచరిద్దామని, శాంతి, మత సామరస్యాన్ని కాపాడటమే గాంధీకి అందించే నిజమైన నివాళి అని కేటీఆర్ అన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు అపురూపమైన కానుక అందజేసిన అభిమాని.

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల సంగంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల వెంకటేశ్ వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తాడు. తాను






స్వయంగా శ్రమించి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్రాన్ని టేకు కర్ర పై చెక్కాడు. సోమవారం సంఘంపల్లి గ్రామ పర్యటనలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి తాను రూపొందించిన చిత్ర పటాన్ని అందించాడు. చిత్రాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంకటేష్ కు అభినందనలు తెలిపారు.

## గురుర్ధేవో పుస్తక సమర్పణ

**జగిత్యాల జనవరి 30 (ప్రజా మంటలు):** స్వామి ధ్యాన్ కళ్యాణ్ పూర్వాశ్రమంలో (గడ్డమీద శరత్) కుమార్ 1993- 94 విద్యా సంవత్సరంలో జగిత్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఎస్ఎస్ సి  చదివాడు. 1000 పేజీలు కలిగిన



"గురుర్ధేవొ  జగత్ సర్వం "అన్న పేరుతో స్వామి ధ్యాన కళ్యాణ్ ఎమెస్కో సహకారంతో తన ఆధ్యాత్మిక అనుభవాల తో కూడిన పుస్తకాన్ని ప్రచురించబడగా తన బాల్యమిత్రుని తో కలిసి తనకు చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను తనను అనుగ్రహించిన గురువులను, అనుగ్రహిస్తున్న గురువులను, ఉపాసన దేవతలకు, త్రికరణశుద్ధిగా కృతజ్ఞతాపూర్వకంగా "అక్షర సుమాంజలిగా" భావించి తాను చదువుకున్న పాఠశాలలో ప్రత్యక్షంగా కలిసి గురుదేవుల వైభవం తెలియజేసే పుస్తకాన్ని తనకు పదవ తరగతిలో బోధించిన ఆచార్యులు సిరిసిల్ల రాజేంద్ర శర్మకు అందజేసి ఆశీస్సులు పొందాడు . ఈ సందర్భంగా స్వామి ధ్యాన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ పుస్తకం ద్వారా తాను గురుదేవుల వైభవం తెలియచేసే ప్రయత్నాన్ని మరియు తన జీవితంలోని తన అనుభవాలను అక్షర రూపం చేసినట్లు తెలిపారు. ఈ పుస్తకంలో వివిధ క్షేత్రాల ఆధ్యాత్మిక చరిత్రలను వివరించినట్టు పేర్కొన్నారు.



జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా 2 నిమిషాలు నిశ్శబ్దం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పాల్గొన్న కోశాధికారి మెట్ట మల్లికార్జున్, యూనిట్ రెండు అధ్యక్షులు వైద్య బాలమురళీ కృష్ణ, అసోసియేట్, అధ్యక్షులు గుండేటి రవీందర్, యూనిట్ ఒకటి అధ్యక్షులు కొలిచాల రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జీ. గంగాధర్‌లు

## జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీ వర్ధంతి

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** గాంధీ వర్ధంతి సందర్భంగా దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో రెండు నిమిషాల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది



మౌనం పాటించారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించడం లక్ష్యంగా వేలాది మంది స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగ ఫలితంగానే నేడు మనమంతా ఆ ఫలాలను అనుభవిస్తున్నామని చెప్పారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వామనమూర్తి , ఆర్ఎస్ఐ లు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వావిలాలలో ఆదిమానవులు, ప్రాచీన దేవాలయాలు

**చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ జనవరి 30 (ప్రజామంటలు):** ఆలయంలో కుండలు తయారు చేయడం ఎప్పుడైనా చూసారా? గర్భగుడిని బెండ్ల అర్రగా మార్చినట్లు ఎక్కడైనా విన్నారా ? వావిలాల గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఇదంతా చూస్తాము. ప్రస్తుతం ఆలయం పెంటకుప్పగా గబ్బిలాల ఆవాసంగా ఉన్నది. చరిత్ర మీద అవగాహన లేక అనేక గ్రామాలలో చారిత్రిక ఆధారాలు ఊహించనంత వేగంగా కనుమరుగవుతున్నాయని, వావిలాల గ్రామాన్ని చూస్తే తెలుస్తుందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ పలు విషయాలు వెల్లడించారు. జనగామ జిల్లాకు 45 కీ.మీ., పాలకుర్తి మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో వావిలాల గ్రామం ఉంది. "జిల్లా చెరువు "దగ్గరలో వేణుగోపాల స్వామి శిథిల దేవాలయం ఉంది. తూర్పు ప్రవేశ ద్వారం కలదు. ద్వారానికి ఇరువైపులా హనుమంతుడు గరత్మంతుడు ద్వార పాలకులుగా ఉన్నారు. చతుర్భుజులైన జయుడు విజయుడు అని పిలువబడే ద్వారపాలకుల శిల్పాలు మాత్రం గుడి లోపల ఉన్నాయ . ఈ శిల్పాలు జీడికల్ వల్మిడి రామాలయాలలోని ద్వార పాలకులను పోలి ఉన్నాయి. ఆలయం ముందు దర్వాజ పైభాగంలో పువ్వుల చిత్రాలు ఉన్నాయి. ప్రధానాలయంలో వేణుగోపాల స్వామి పానమట్టం ఉంది. ఈ ఆలయానికి ఇరువైపులా ఉన్న రెండు ఉపాలయాలు పూర్తిగా శిథిలమై ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. ఆలయము 4 %ఇ% 4 చొప్పున 16 స్తంభాలపై నిర్మించబడింది. ఇటుకలతో నిర్మించబడ్డ గోపురం ఉంది. వేణుగోపాల స్వామి ఆలయం ముందు నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం ఉంది. జిల్లా చెరువు కట్ట ముందు ప్రధాన రహదారిలో ప్రాచీనశివాలయం ఉంది. ఈ ఆలయం రెండు భాగాలుగా నిర్మించబడ్డది. ఆలయం ముందు ద్వారానికి, మరియు గర్భగుడి దర్వాజకు కలశములు ఉన్నాయి. పానమట్టం నేలకు సమాంతరంగా ఉంది ఆలయం ప్రాంగణంలో అనేక నాగదేవతల శిల్పాలు ఉన్నాయి ఒక వీరుడి శిల్పం కూడా ఉంది. వీటిని బట్టి చూస్తే ఈ ఆలయం చాళుక్యులనాటి దేవాలయంగా కనిపిస్తున్నది. బీరప్ప గుడికి వెళ్లే దోవలో "పెద్ద బండ" ఉంది. ఈ బండపై నవీన శిలాయుగం నాటి రాతి పనిముట్లు



నూరుకున్న గుర్తులు ఉన్నాయి. ఇవి సుమారుగా ఐదు వేల సంవత్సరాల కిందటివి. గ్రామంలోని బీరప్ప గుడిలో ఒక రాతి గొడ్డలి. దీనిని బట్టి ఈ గ్రామం శిలాయుగం నుండి మనుగడలో ఉందని తెలుస్తున్నది. ఇక్కడి పెద్ద బండ పైన ఒక శిలకు గతంలో ఒక శాసనం ఉండేది. ఈ శాసనం ఉన్న బండ పూర్తిగా ధ్వంసం చేయబడింది. పాలకుర్తి బమ్మెర వాల్మిడి రాష్ట్రంలోనే ఒక గొప్ప పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకొని ఈ క్రమంలో అటు తొర్రూర్ నుండి వచ్చేవారు. వావిలాల గ్రామం మీదుగా రావాలి. ఇక్కడే వావిలాల వేణుగోపాలస్వామి దేవాలయం ఉంది. ఈ ఆలయాన్ని సైతం పునరుద్ధరిస్తే పర్యాటకులు చూసే అవకాశం ఉంది.

## ప్రజావాణి ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలి

**జనగామ జనవరి 30 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఆర్జీలు చేసుకున్న ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని శాఖల వారీగా పెండింగు దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎడి సర్వే ల్యాండ్ 3, డిస్టిక్ సివిల్ సప్లై 1, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ 4, ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, హ్యాండ్లూమ్స్ 1, మున్సిపల్ 1, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ 1, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 39 కాగా మొత్తం కలిపి (55) దరఖాస్తులు ఈరోజు ప్రజావాణిలో వచ్చాయని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు, ఈ దరఖాస్తులను పరిశీలించి వారికి సూచనలు పరిష్కారము కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అంతకుముందు ప్రభుత్వ ఆదేశానుసారం చనిపోయిన స్వతంత్ర సమరయోధుల ఆత్మలకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి స్టేషన్ఘన్పూర్



కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామ్ రెడ్డి, డిపిఓ వసంత, సిపిఓ ఇస్మాయిల్, వినోద్ కుమార్, డిసిఓ కిరణ్ కుమార్, డీఎస్ఓ రోజా రాణి, ఎంపీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మనసూరి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రాజీ లేకుండా సేవలు అందించాలి

**టీఎస్సీపీసీఆర్ సభ్యురాలు శోభారాణి**

**భీమదేవరపల్లి జనవరి 30 (ప్రజామంటలు):** అంగన్వాడి కేంద్రంలోని లబ్దిదారులకు అందించే సేవలలో ఎప్పుడూ రాజీ పడకుండా సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఏ శోభారాణి అన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం రోజున హనుమకొండ జిల్లా



భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో 6 వ, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి పిల్లలు, గర్భిణీలు, బాలింతలతో ముచ్చటించారు. లబ్దిదారుల వివరాలను ప్రీ స్కూల్ పిల్లల నమోదు వివరాలను అడిగి తెలుసున్నారు. కాగా అంగన్వాడి కేంద్రంలో 20 మంది ప్రీ స్కూల్ పిల్లలు, 9 మంది గర్భిణీలు,10 మంది బాలింతలు, 46 మంది పిల్లలు బాలమృతం పథకం లబ్దిపొందుచున్నారని సీడీపీవో పి స్వరూప తెలిపారు. లబ్దిదారులకు అందించే పాలు, గుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహారం అందించాలని కోరారు. తొలుత కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం దర్శనానికి వెళ్లగా ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమార స్వామి, ఈవో కిషన్ రావులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అంగన్వాడి కేంద్రం, స్థానిక ఆదర్శ, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి అధ్యాపక బృందంతో సమీక్షా సమావేశం నిర్వహించి, పిల్లలతో ముఖా ముఖిగా మాట్లాడారు. 7 వ, తరగతి చదువుతున్న బొల్లమల్ల అర్జున్ పాడిన "పుణ్యభూమి నాదేశం" పాటకు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ బి ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పి సుధాకర్, కే దామోదర్, స్థానిక సర్పంచ్ మాడ్గుల కొమురయ్య, బీఆర్పీ కో ఆర్డినేటర్ కే శిరీష, సీడీపీవో పి స్వరూప, సీఎంవో రాధ, మండల విద్యాధికారి ఏ





వెంకటేశ్వర రావు, డీసీపీవో పి సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ రాగి కృష్ణ మూర్తి, సూపర్ వైజర్ ఎల్ సుశీల, అనితా రాణి, సోషల్ వర్కర్ లు జీ సునీత, మాడ్గుల రమేష్, అంగన్వాడి టీచర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి లో ఇటీవల మరణించిన కళ్లెపు భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకులు వృక్షప్రసాద ధాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసిన కడారి సురేందర్, గొడిశాల అర్జున్, కడారి అశోక్




## కులసంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల్ హబ్సిపూర్ గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



చేసి తదనంతరం గ్రామంలో 7 కులాలు గౌడ, పద్మశాలి, మున్నూరుకాపు, మాల, మాదిగ, కులసంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మరియు జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. అలాగే గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు 70వేల రూపాయల విలువగల చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందం, మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డి,సర్పంచుల ఫోరం చెరుకు జాన్, యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, తిరుపతి, జ్ఞానేశ్వర్, బాలయ్య, శ్రీనివాస్, కిషన్, రంజిత్ రెడ్డి, సునీల్, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎంఈఓ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్.ఐ. పరమేశ్వర్

**ఎల్కతుర్తి జనవరి 30 (ప్రజామంటలు):** అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రూపొందించిన 2023 సంవత్సరం క్యాలెండర్ ను ఎస్.ఐ పరమేశ్వర్ పోలీస్ స్టేషన్లో  సోమవారం ఆవిష్కరించడం




జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ.... విద్యార్థి ఉద్యమాలతో పాటు సామాజిక బాధ్యతతో ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ రూపొందించడం శుభపరిణామని ఆయన హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి సంఘానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు ప్రతి ఒక్క విద్యార్థి యువకులు చేయాలని దీని ద్వారా సమాజానికి మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో (హెడ్ కానిస్టేబుల్) రవికుమార్, (కానిస్టేబుల్) రాజు, ఏఐఎస్ఎఫ్, జిల్లా ఉపాధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా సమితి సభ్యులు మాచర్ల రాజు గౌడ్, వుట్కూరి సురేష్, ముంజ పూర్ణ, గడ్డం అఖిల్, మండల సమితి సభ్యులు బోనగిరి కుమార్, ఉప్పుల వినయ్ చారి, సాయి ప్రభాస్, మహేష్ లు పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో ఇబ్బంది పడుతున్న రైతులు సబ్ స్టేషన్ ముందు ధర్నా

**ఎల్కతుర్తి జనవరి 30 (ప్రజామంటలు):** మండలంలోని గోపాల్పూర్ చింతలపల్లి దామెర గ్రామాల రైతులు కరెంటు కోతలు పెట్టడంతో సబ్ స్టేషన్ ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు నాణ్యమైన



కరెంటు ఇవ్వాలని ప్రతిరోజు రైతులు ఇబ్బంది పడుతున్నారని 18 రోజుల నుండి కరెంట్ ఇవ్వట్లేదని ఇచ్చిన ఏ సమయానికి వస్తుందో తెలియక రైతులు నానా తంటాలు పడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్నారు సబ్ స్టేషన్ వద్దకు వచ్చి ఏఈ ని రైతులు నిలదీయగా  ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో మాకు తెలియదు అని దురుసుగా సమాధానం చెప్పాడు  ఇందుకు కోపగ్రతులు రైతులు రోడ్డుపై బైఠాంచి రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ల పొడవు రాకపోకలు స్తంభించడంతో హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులను శాంతింప చేశారు. రైతులకు నచ్చజెప్పి అధికారులతో మాట్లాడి రైతులకు కరెంటు ఇచ్చేయవలసిందిగా కోరారు.

## ఎం.జీ. రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నివాళులు

**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకొని సిటీలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఎంజీ రోడ్డు లోని చారిత్రక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ ఉద్యమకారుడు పొట్లకాయల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రాజ్, కే. నాగరాజు  ముదిరాజ్ లు ఘనంగా నివాళులు అర్పించారు. అహింసా పద్ధతిలో పోరాడి, భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ చరిత్ర  పుటల్లో శాశ్వతంగా నిలిచిపోయారని వారు శ్లాఘించారు.

# ఆదానీ గ్రూపు ప్రకంపనలపై మోడీ మౌనమేల!

ఆదానీ,అంబానీలకే ప్రభుత్వం..అంటే మోడీ సాయం చేస్తున్నారన్న విమర్శలు దేశ వ్యాప్తంగా వస్తున్న వేళ హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అత్యంత కుబేరుడైనా గౌతం అదానీ సంపద కీలకమైన 100 బిలియన్ల మార్క్‌కు దిగువకు పడిపోయింది. దీనిపై సిబిఐ, సెబి విచారణలు జరపాలన్న విపక్షాల డిమాండ్ పెరిగింది. పార్లమెంట్ సమావేశాలు జరుగబతున్న వేళ దీనిపై ప్రకంపనలు తప్పేలా లేవు. ప్రభుత్వం కూడా దీనిపై సమగ్ర విచారణ జరిపి మదుపర్లకు అండగా నిలవాలి. ప్రభుత్వం ముఖ్యంగా మోడీ ఈ అంవంపై జోక్యం చేసుకోవాలి. తన నిజాయితీని చాటుకుని..ఈ మోసాలపై దర్యాప్తునకు పూనుకోవాలి. ఇలాంటి మోసాలు నిజమే అయితే కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. అలాగే ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే. ఇకపోతే ఎల్ఐసి లాంటి సంస్థల పెట్టుబడులను వెనక్కి తీసుకుంటే మంచిది. ఇకపోతే రెండు రోజుల్లో ఆయన కంపెనీల షేర్ల పతనంతో ప్రపంచ సంపన్నుల జాబితాలో అదానీ ర్యాంకింగ్ ఏడో స్థానానికి పడిపోయింది. ఇంతక్రితం ఆయన నాలుగో స్థానంలో ఉన్న ఆదానీ గ్రూప్ తాజా ప్రకంపనలతో దిగజారిపోయారు. ఈ క్రమంలో ఎల్ఐసి లాంటి సంస్థలు ఆదానీలో పెట్టిన పెట్టుబడులకు ముప్పు ఏర్పడింది. కొన్ని నెలల క్రితం ఓ దశలో ఆదానీ గ్రూపు రెండో స్థానానికి ఎగబాకగా.. చాలా కాలం మూడో స్థానంలో కొనసాగారు. ఇందులో నిజానిజాలు చర్చించాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఆదానీ వ్యవహారం పార్లమెంట్‌ను కుదిపేయ నుంది. ప్రస్తుతం హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బ కారణంగా స్టాక్ మార్కెట్లో అదాని గ్రూపు ప్రకంపనలు కొనసా గుతున్నాయి. అదాని సంస్థ మోసపూరిత చర్యలకు పాల్పడుతోందని, మనీ లాండరింగ్ చేస్తోంటూ అమెరికన్ సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన పరిశోధనాత్మక నివేదికతో భారత మార్కెట్లు విలవిలలాడుతున్నాయి. రెండు రోజుల్లో 10.65 లక్షల కోట్ల రూపాయల సంపదను ముదుపర్లు కోల్పోయారు. అదానీకి చెందిన 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.4 లక్షల కోట్లు ఆవిరయింది. శుక్రవారం ఒక్కరోజే ఈ సంస్థలు మూడు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం చవిచూశాయి. జనవరి 24న అదానీ గ్రూపు కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ విలువ రూ19 లక్షల కోట్లుగా ఉండగా.. జనవరి 27 ముగింపు నాటికి రూ.15 లక్షల కోట్లకు పరిమిత మయ్యింది. అదానీ షేర్లలో అమ్మకాల వల్ల ఎల్ఐసి దాదాపు రూ.18వేల కోట్ల నష్టాన్ని చవి చూసింది. అదానీ గ్రూపులోని కంపెనీల్లో జనవరి 24 నాటికి ఎల్ఐసి పెట్టుబడి రూ.81,268 కోట్లుగా ఉండగా.. 27 నాటికి ఇది రూ.62,621 కోట్లకు పడిపోయింది. ఇంత భారీ నష్టం జరిగినా ఎల్ఐసి నుండి మరో 300 కోట్ల రూపాయలను అదాని గ్రూపు నకు మళ్లించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్దం అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదాని ఎంటర్‌ప్రైజెస్ కొత్తగా విడుదల చేయనున్న ఎఫ్‌పిఓలో ఎల్ఐసి ఈ మేరకు పెట్టుబడులు పెట్టనుందని సమాచారం. దీంతో అదాని గ్రూపులో ఎల్ఐసి పెట్టుబడు లు మరో 4.23శాతం మేర పెరగనున్నాయి. దీనిపై విపక్షాలు యుద్దానికి సిద్దం అవుతున్నాయి.సంక్షోభం వేళ ఈ స్థాయిలో పెట్టుబడులు



పెట్టడానికి ప్రభుత్వ రంగ సంస్థయైన ఎల్ఐసి సిద్దపడటం వెనుక ప్రభుత్వ వర్గాల ఒత్తిడి ఉందని భావిస్తున్నారు. ఇకపోతే గౌతం అదానీకి చెందిన అదానీ గ్రూపు తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని.. ఎకౌంట్స్ లోనూ మోసాలు చేస్తోందని తాము ఇచ్చిన రిపోర్టుల కు కట్టుబడి ఉన్నామని అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ స్పష్టం చేసింది. ఎకౌంట్స్‌లో మోసాలకు పాల్పడుతుందని, షేర్ల ధరలను కృత్రిమంగా పెంచిందని ఆ సంస్థ ఆరోపించింది. పన్ను ఎగవేత, మనీలాండరింగ్ మోసాల కోసం అనేక అడ్డదారులు తొక్కింది. అప్పుల కోసం మోసాలకు పాల్పడింది. కార్పొరేట్ ప్రపంచ చరిత్రలో ఇదో అతిపెద్ద కుట్ర అంటూ నివేదకలో తెలియచేసింది. గత మూడేళ్లలోనే తన గ్రూప్‌నకు చెందిన 7 ప్రధాన లిస్టెడ్ కంపెనీల ముఖ విలువను ఎక్కువ చేసి, షేర్ల విలువను కత్రిమంగా పెంచి ఆదానీ మోసానికి పాల్పడ్డారు. నష్టాలతో ట్రేడ్ అవుతున్న ఆ కంపెనీల వాటాలను తనఖా పెట్టి అదానీ గ్రూప్ భారీగా రుణాలను పొందింది. దీంతో అదానీ కంపెనీ వాటాదార్ల సొమ్మును, గ్రూప్ ఆర్థిక పరిస్థితిని ప్రమాదంలో పడేసినట్టే. అదానీ గ్రూప్ మనీలాండరింగ్, అవినీతి ఆరోపణలకు గానూ భారీగా డబ్బు వెచ్చించింది. రూ.1.4 లక్షల కోట్ల అవినీతి, మనీలాండరింగ్, పన్ను ఎగవేతకు సంబంధించి అదానీ గ్రూప్ ఇప్పటికే నాలుగు కేసుల్లో ప్రభుత్వ సంస్థల విచారణను ఎదుర్కొంటుందని ఈ రిపోర్టు తెలిపింది. తమ సంస్థపై ద్వేషంతో ఆధారాలు లేకుండా హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసిందని అదానీ గ్రూపు స్టాక్ ఎక్స్చేంజీలు, రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. హిండెన్‌బర్గ్ రిపోర్టును తప్పు బట్టింది. దీనిపై హిండెన్‌బర్గ్ కూడా ఘాటుగానే స్పందించింది. తాము ఇచ్చిన రిపోర్టు సరైనదని.. లేకపోతే ఆ కంపెనీ చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. అదానీ గ్రూపు చేతనైతే తమపై కోర్టుకెళ్లాలని సవాలు విసిరింది.

తమ సంస్థ అమెరికా నుంచి పనిచేస్తోందని.. కాబట్టి అక్కడ దావా వేసుకోవచ్చని సూచించింది. ఒకవేళ ఈ విషయంలో అదానీ గ్రూప్ కనుక విఫలమైతే తమ వాదనలు సరైనవిగా భావించాల్సి వస్తుందని కూడా సవాల్ విసిరింది. అదానీ గ్రూపులో గతంలో పనిచేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, వేలాది పత్రాలు, ప్రభుత్వ, అంతర్జాతీయ సంస్థల నిఘా నివేదికలు, అదానీ గ్రూపు కంపెనీల శాఖలు ఉన్న 12కు పైగా దేశాలను పర్యటించి ఈ నివేదికను తయారు చేసినట్టు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తెలిపింది. తాము విడుదల చేసిన రిపోర్టులోని ఒక్క అంశాన్ని కూడా అదానీ గ్రూపు స్పష్టంగా లేవనెత్తలేకపోయింది.

మేము సూటిగా 88 ప్రశ్నలు వేశామని, ఇందులో అదానీ గ్రూపు ఏ ఒక్క ప్రశ్నకు ఇప్పటికీ బదులు ఇవ్వలేక పోయిందని పేర్కొంది. హిడెన్‌బర్గ్ రిపోర్టులోని ప్రధానాంశాలు గమనిస్తే..అదానీ గ్రూపు సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన కుటుంబ సభ్యులు గడిచిన కొన్ని దశాబ్దాలుగా ఆ కంపెనీ షేర్లను మానిప్యులేషన్ చేస్తుందన్నది ప్రధాన ఆరోపణ.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కాలి ముల్లు - పరమానందయ్య శిష్యులు

పూర్వం 'అరుణ మహర్షి' దగ్గర పదమూడు మంది శిష్యులు ఉండేవారు. వాళ్ళు ఎప్పుడూ అబద్ధమాడరు. ఇతరులకి ఎపుడూ అపకారం చేయరు.జీవులను హింసించరు.నమ్మినవారిని మోసగించే గుణం కూడా వారికి లేదు. ఒకరిపై ఒకరికి చాడీలు చెప్పరు. ఆడవాళ్ళని మంచి



గౌరవంతో చూస్తారు. స్త్రీలతో సన్నిహితంగా కూడా ఉండడానికి పెద్దగా ఆసక్తి చూపరు.పొద్దంతా వాళ్ళ పని ఏమిటో గురువుగారు చెప్పిన పాఠాలేమిటో %౼%అవి తప్ప ఇతర ప్రపంచం దాదాపు వారికి పట్టదు.

ఒకనాడు దేవకన్యలు భూలోకానికి విహారానికి వచ్చి ఒక కొలనులో స్నానాలు చేస్తున్నారు. అక్కడికి వచ్చిన ఈ పరమానందయ్యశిష్యులు పదమూడు మంది దేవకన్యలని వింతగా కళ్ళు అప్పగించి చూస్తున్నారు. వీళ్ళ ప్రవర్తనతో కోపగించినఆ దేవకన్యలు "మీరు బుద్ధి హీనులై పొండి" అని శపించారు.అప్పుడు అక్కడికి వచ్చిన అరుణ మహర్షి తన శిష్యుల అమాయకత్వాన్ని ఆ దేవకన్యలకి తెలియపరచి శాపవిముక్తి ఎలా చెందడం అని అడిగారు."శంకరుని దయవలన శాపవిముక్తి" కలుగుతుందని చెప్పి ఆ దేవకన్యలు మాయమైపోయారు.

అప్పుడు శిష్యులు అరుణ మహర్షి ఆశీస్సులు పొంది, దేశసంచారం చేస్తూ,'పరమానందయ్య' గారి వద్ద శిష్యులుగా చేరారు. అమాయకులైన వారి గురువు పరమానందయ్య గారు కూడ పాపం ఓ పిచ్చి మారాజు.ఆయనకు ఏనాడూకోపం రాదు. పగ అంటే తెలియదు.సహనం, దయ,ఆదరణ పరమానందయ్యలో ఉన్నంత ఎవరిలోనూ కనిపించవంటే అతిశయోక్తి కానేకాదు.

శిష్యులందరికి గురువుగారంటే ఎంతో భక్తి. ఆయన ఏ పని చెప్పినా పదమూడు మంది కలిసి చేయడం ఆ పనిని మళ్లీ సరిజేయడానికి వీలు లేనంత సమస్యగా చేయడం 'పరమానందయ్య -పదమూడు మంది శిష్యుల కథలు'గా ఎన్నో తరాలుగా పిల్లలని పెద్దల్ని అలరించడం అందరికి తెలిసిన విషయమే కదా!

ఒకసారి గురువుగారి కాలికి ముల్లు గుచ్చుకున్నది. దాన్ని తీయడానికి సూది కావాలని గురువు గారు చెప్పారు.ఇంకేం శిష్యులంతా సూదికోసం ఊరంతా వెతికారు.ఒక రైతు పాపం అని ఒక సూది ఇచ్చాడు. శిష్యులంతా ఆ సూది నాకంటే నాకని ఆ రైతు మీదికి ఎగపడ్డారు.వారి అమాయకత్వాన్ని గ్రహించిన ఆరైతు "నలుసంత సూదిని తీసుకుపోవ దానికి ఇంత మందా?" సరే నేను ఒక ఉపాయం చెబుతాను.మా పెరట్లో ఒక దూలముంది.దానికి ఈ సూదిని గుచ్చి మోసుకుంటూ వెళ్ళండి. అని సలహా ఇచ్చాడు.అంతే వెంటనే శిష్యులు ఆ దూలానికి సూదిని గుచ్చి మోసుకుంటూ గురువుగారి వద్దకు బయలుదేరారు. ఊళ్ళోవాళ్ళు అంతా ఈ వింతని చూసి విరగబడి నవ్వుకున్నారు

- డా.భోజన్నగారి అనసూయ, నిజామాబాద్.
99898 22494.

# స్వాతంత్ర్య సమర యోధులు కేశవులు

## జనవరి 30 కె.వి.కేశవులు వర్ధంతి

ఆయనొక పోరాట యోధులు. స్వాతంత్ర్య పోరాటంలో భారత మాత దాస్య శృంఖలాల విముక్తి కోసం సర్వం త్యాగం చేసిన మేరు నగ ధీరులు. అలా అంటే ఆయన ఒప్పుకునే వారు కాదు. భరత మాత దాస్య విముక్తి కోసం రాజీ లేని పోరు సల్పిన అశేష దేశభక్తు లలో తామూ ఒకరమని అంటూ ఉండే వారాయన. ఆయనే ధర్మపు రి క్షేత్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ మంత్రి కర్నె వెంకట కేశవులు (జననం 14-1-1924.. మరణం 30-1-2019). 1924 జనవరి 14న ధర్మపురి క్షేత్రంలో గోదావరి తీరాన



గల తమ ఇంటిలో జన్మించిన కేశవులు, ధర్మపురి, కొత్తపల్లి, జగిత్యాల పాఠశాలలో విద్యా భ్యాసం గావించారు. జగిత్యాలలో 6వ తరగతిలోనే వందేమాతరం గీతాలాపన చేసి, శిక్షకు గుర య్యారు. అనంతర కాలంలో ధర్మపురి, ఆదిలాబాద్ ప్రాంతాలలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా తిరుగుబాటు బాట పట్టి, స్వాతంత్ర్య ఉద్యమం గూర్చి మారుమూల గ్రామాలలో చైతన్య కాంతులు వెలిగించడంలో కృత కృత్యులైనారు. ధర్మపురి క్షేత్రంలో సాహిత్య, నాటక సంస్థల వ్యవస్థా పనలకు కారణభూతులై, సొంత ఇంటిలో గ్రంథాలయం నిర్వహిం చారు. నైజాం ఏలుబడి ప్రాంతంలో జాతీయ పతాకావిష్క రణలు నిషేధితాలు. కఠినతర నేరంగా పరిగణించాలని ఆదేశాలున్న నేపథ్యం తాము కోరుకున్న స్వాతంత్ర్యం సిద్ధించిన శుభ తరుణాన, ధర్మపురి క్షేత్రవాసు లందరినీ పిలిచి, మరీ తమ స్వంత ఇంటి పైనే జాతీయ జెండా ఎగుర వేసారు. నాటి పోలీసులు విషయం తెలిసి హుటాహుటిన నాన్ బెయిల బుల్ వారంట్ తో విచ్చేయగా, మరో అనుచరులు, పౌరాణిక ప్రసిద్ధులు సంగనభట్ల మాణిక్య శాస్త్రితో కలిసి, తమ ఇంటి ముందు నుండి ప్రవహిస్తున్న నిండు గోదావరిలో దూకి, బల్లకట్టు ద్వారా ఇరువురు మంచిర్యాల రేవుకు, తద్వారా రైలు ద్వారా ముంబాయి చేరుకుని, అజ్ఞాత వాసం గడిపారు. తర్వాతి కాలంలో సిర్పూర్ ఎమ్మె ల్యేగా, రాష్ట్ర చేనేత సహకార మంత్రిగా, స్వాతంత్ర్య సమరయో ధుల సంఘ వ్యవస్థాపక బాధ్యుని గా పని చేశారు.

కేశవులు జీవితంలో ఇది ఒక పార్శ్వం కాగా, తెలంగాణ లోనే మొదటిదైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి

నాటక సంస్థ 1936 ప్రారంభ దశలో మేకప్ మన్ గా, పాత్రాలంకరణ నిపుణులుగా, ప్రయోక్తగా, చింతా మణిలో భవానీ శంక రుడుగా, మధుసేవలో శర్మగా, రామదాసులో తానీ షాగా విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1938లో ప్రధానంగా ఫిబ్రవరి 1వ తేదీన మంచిర్యాలలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ మహా సభలు నస్పూరు శ్రీరాజా మురళీమనోహర్ రావు అధ్యక్షు లుగా, కేవి కేశవులు కార్యదర్శిగా నిర్వహించారు. మండలి బాధ్యునిగా, కేశవులు ఆనాడు ధర్మపురి నాట్యమండలిచే శ్రీకృష్ణ తులాభారం సాంప్రదాయ పద్య పౌరా ణిక నాటకం వేయించారు. ప్రప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్రపితామహ మాడ పాటి హన్మంతరావు, విమర్శ నాగ్రేసరులు సురవరం

ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామాను జరావు, కాళోజీ నారాయణ రావు, నార్ల వేంకటేశ్వర్ రావు, వానమామ లై వరదాచార్య తదితరులను ఆహ్వానింప చేసి, నాటక వీక్షణం గావింప చేశారు. నాటకం ఆసాంతం చూసిన ప్రముఖులు ఎంతగానో ప్రశంసించారు. ఇటీవల చివరిసారి ధర్మపురి స్వామి దర్శనం చేసుకు నేందుకు విచ్చేసిన సందర్భంగా, "తెలంగాణ ప్రభుత్వం కళా రంగానికి, కళాకారులకు అనేక ప్రోత్సాహ పథకాలను చేపట్టింది. పట్టణానికి దూరం కావడం వల్ల కొంతవరకు ఈ సంస్థకు కొంత నష్టం - ఒకింత అన్యాయం జరిగిందని నేను భావిస్తున్నా. ఇప్పుడా లోపం తీనిపోతుందని ఆశి స్తున్నా" అన్నారాయన.

కేశవులు తమ 97వ ఏట 2019 జనవరి 30వ తేదీన సాయంత్రం హైదరాబాద్, అమీర్ పేటలోని ధరంకరం రోడ్లోని తమ స్వగృహంలో కన్ను మూశారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# సొంత వ్యవసాయ విధానాలు తయారు చేయాలి

ఏయేటి కాయేడు పంటల కొనుగోళ్ల సమయంలో ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. కేంద్రంతో సంబంధం లేకుండా వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, పంటలను కొనుగోళ్లు చుయడం వంటి విషయాల్లో రాష్ట్రాలు ముందుకు కదలడం లేదు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం ఇతరత్రా ప్రయోజనాలను ఆశించడం వల్ల ఈ విషయంలో ప్రణాళిక లేకుండా సాగుతున్నారు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో వ్యవసాయంలో పురోగతి సాధించవచ్చు. కేంద్రాన్ని తిడుతూ కూర్చునే కన్నా కార్యాచరణ చేసి విజయం సాధించవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అనేక అవకాశాలు , వనరులు ఉన్నా పటిష్టమైన వ్యవసాయ విధానాలు అవలంబించడం లేదు.. దీనికితోడు తాము అమలు చేస్తున్న విధానాలనే ఉత్తమమైనవిగా ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో పంటలు పండించే



రైతులకు గిట్టుబాటు కావడం లేదు. కొనుగోళ్లు చేసే ప్రజలకు భారం అవుతోంది. రైతులకు, ప్రజలకు మధ్యఅనుసంధానంగా ఉంటూ పంటల ప్రణాళిక, వ్యవసాయ విధానాలు రూపొందితే అన్నదాతలకు, ప్రజలకు మేలు జరగగలదు. తెలంగాణలో నీటి లభ్యత పెరిగింది. ఉచిత కరెంట్ ఇస్తున్నారు. కానీ పండిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే యంత్రాంగాన్ని నిర్మించలేకపోయారు. పెట్టుబడి కింద ఎకరానికి ఏటా ఇస్తున్న డబ్బులు వృధా అవతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. అయినా దానిని సమీక్షించడం లేదు. పోరంబోకు భూములకు, తోటలకు ,డబ్బున్న వాళ్లకు కూడా ప్రభుత్వం నుంచి రైతుబంధు సొమ్ము అందుతోంది. ఈ వృధాను అరికట్టడంలో కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో చెల్లిస్తున్న ధనాన్ని పంచడం ఎంతవరకు భావ్యమో ఆలోచించడం లేదు. ఆ డబ్బును పంటల కొనుగోళ్లకు వినియోగించి..రైతులను ఆదుకోవచ్చు. వారికి మద్దతు ధరలను మించి ధరలు చెల్లించవచ్చు. అలాగే ఆ పంటను ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావచ్చు. కానీ లేనిదల్లా చిత్తశుద్ధి మాత్రమే. తమది రైతు ప్రభుత్వమని సిఎం కెసిఆర్ మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు ఢంకా బజాయిస్తునా ఏటా సరిగా పంటలు కొనుగోళ్లు చేయలేని దుస్థితలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో ప్రధానంగా సాగయ్యే కందిపంట కొనుగోళ్ల సీజన్ వచ్చినా సరైన ప్రణాళిక ఉండడం లేదు. పంట చేతికొచ్చి పక్షంరోజులు గడిచిపోతున్నా కొనుగోళ్ల పక్రియను ప్రారంభించక పోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. దీనికితోడు పండించిన పంట ఏదైనా మద్దతు ధరలు లేక పోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే చేతికొచ్చిన కంది పంటను ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్న రైతులు కొనుగోళ్ల కోసం ఎదురు చూడక తప్పడం లేదు. ప్రభుత్వ నిర్ణయంతో సొసైటీల ఆదాయానికి గండిపడే అవకాశం ఉంది. ఇన్నాళ్లు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సహకార సంఘాల ద్వారా కందులను కొనుగోలు చేసేవారు. ఇకపోతే పసుపు రైతులదీ ఇదే కష్టం. వారికి కూడా ధరలు రావడం లేదు. గతంలో బాబా రాందేవ్‌బాబను తీసుకుని వచ్చి హడావిడి చేసిన ఆనాటి ఎంపి కవిత ఇప్పుడు చేతులు దుపులుకుని, ఎంపి ధర్మపురి అర్వింద్‌ను దుమ్మెత్తి సోయడంతో.. దీనిచుట్టూ రాజకీయాలు తిరుగు తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో పసుపును సాగు చేసే రైతులకు నష్టాలే తప్ప లాభాలు రావడంలేదు. ఎకరం సాగు చేయడానికి రైతులు రూ.లక్షా 20వేల నుంచి రూ.లక్షా 50వేల వరకు ఖర్చు చేస్తున్నారు. పసుపు సగటు దిగుబడి 20 క్వింటాళ్లు వస్తోంది. ప్రస్తుతం క్వింటా పసుపు ధర సుమారు రూ.5వేలు మాత్రమే ఉంది. ఈ ధరతో రైతులకు పెట్టుబడులు కూడా మిగలడం లేదు. పసుపు సాగు చేసినందుకు నష్టాలనే మూటగట్టు కుంటున్నారు. అన్ని పంటలకు మద్దతు ధరలు, పంటల పెట్టుబడుల ధరలు పెరిగినా పసుపు ధర మాత్రం పెరగడం లేదు. ఇది పసుపు రైతు దీన పరిస్థితికి అద్దం పడుతోంది. పసుపు మద్దతు ధరల జాబితాలో లేనందునే ఈ పరిస్థితి ఏర్పడింది.పసుపునకు మద్దతు ధర ఉంటే ఇంత దారుణమైన స్థితి ఉండదు. పంటలకు ధర లేనప్పుడు ప్రభుత్వాలు ఎంఐఎస్ కింద కొనుగోలు చేసే వీలుంది. కానీ ప్రభుత్వాలు కొనుగోలుకు ముందుకు రావడంలేదు. బహిరంగా మార్కెట్‌లో వ్యాపారులు ఇంత కంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేశారు. బయట డిమాండ్ ఉన్నప్పటికీ వ్యాపారులే ధర పెంచడం లేదు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పంట పండించిన రైతులకు నష్టాలు వస్తే, కూర్చున్న దగ్గర వ్యాపారులకు పెద్ద మొత్తంలో లాభాలు రావడం గమనార్హం. సమగ్ర వ్యవసాయ విధానాలు అవలంబించి ఉంటే ఏపం వేయాలో..ఏ పంటను ఎప్పుడు కొనుగోలు చేయాలో..ప్రజలకు వాటిని ఎలా సరఫరా చేయాలో అవగాహన ఉండేది. ప్రజలకు రైతులకు వారధిగా ప్రభుత్వాలు పనిచేయనంత కాలం దళారులే లాభపడతారని గుర్తించాలి.

## నిరంతర విద్యుత్ సరఫరా

# బిఆర్ఎస్ ప్రధాన ఎజెండా

ప్రత్యర్థుల అంచనాలకు, ఊహలకు అందని విధంగా అనూహ్య నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణలో తనకు తిరుగులేదని కేసీఆర్ రుజువు చేసుకుంటున్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు రాజకీయ నిర్ణయాలతో ఆయన తిరుగులేని నేతగా నిరూపించుకుంటున్నారు.




అందుకే ప్రత్యర్థుల ఊహలకు సైతం అందనంత దూరంలో ఉంటున్నారు. దీంతో విపక్షాలు ఏకమైనా కెసిఆర్‌ను ఓడించడం అసాధ్యమన్న భావన సర్వత్రా నెలకొంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డ తరవాత రాష్ట్రం కేసీఆర్ చేతుల్లో కాకుండా మరొకరి చేతుల్లోకి వెళ్లి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ఓ అద్భుతం. దేశంలో ఎక్కడా లేనిది తెలంగాణలో మాత్రమే వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడం సాధ్యమవుతుందని నిరూ పించారు. ఇప్పుడు ఇది దేశవ్యాప్తం ప్రచారశంగా మారింది. బిఆర్ఎస్ దీనిని ప్రధాన ప్రచార అంశంగా ఎత్తుకుంది. అలాగే పరిశ్రమలకు కూడా నిరంతరాయంగా విద్యుత్ అందుతోంది. గృహ,పరిశ్రమలతో పాటు వ్యవసాయానికి కూడా నిరతంర విద్యుత్ అందుతోంది. అందుకే ఈ మధ్య మంత్రి కెటిఆర్‌తో పాటు మంత్రులు కూడా ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో ఉన్న సమస్యలు ఇప్పుడు లేదు. ఇకపోతే దేశంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేది. ఒక్క యూనిట్ విద్యుత్‌ను పన్నెండు రూపాయలకు పైగా పెట్టి కొనుగోలు చేసిన రోజులు ఉన్నాయి. డబ్బు పెట్టినా అవసరమైనంత విద్యుత్ దొరికేది కాదు. కానీ ఇప్పుడు ఉత్పత్తి పెరిగి కావలసినంత విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. కొనుగోలు చేసేవారు లేక ప్రైవేటు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తిని నిలిపివేశాయి. అయితే దేశవ్యాప్తంగా నిరంతర విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన ఇప్పుడు బిఆర్ఎస్ ఎజెండాలో చేరింది. ఇదే విషయాన్ని బిఆర్ఎస్ రాజకీయ అస్త్రంగా వినియోగించుకుంటోంది. వ్యవసాయానికి ఎనిమిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసినా, 24 గంటల పాటు సరఫరా చేసినా వినియోగించే విద్యుత్‌లో తేడా ఏమీ ఉండదని గుర్తించారు.

కాకపోతే పంపిణీ వ్యవస్థను మెరుగు పర్చుకోవడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధించారు. వినియోగం పెరిగినా గ్రిడ్ సరఫరా దెబ్బతినకుండా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయించారు. అందుకే నిరంతర విద్యుత సరఫరా నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తు న్నారు. కెసిఆర్ బలమంతా నిరంతర కరెంట్ సరఫరా అన్న విషయం తేలిపోయింది. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రజామోదం పొందడంలో కరెంట్ సరఫరాదే ప్రధాన నిర్ణయంగా చెప్పుకోవాలి. రాజకీయ పరమైన వ్యూహాలతోనే కాకుండా పాలనాపరంగా కూడా అవసరమైనప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తాను ఏమిటన్నది కేసీఆర్ నిరూపించుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గురించి ఇతరరాష్ట్రాల్లోనే మంచి పేరు రావడానికి అమలు చేస్తున్న పథకాలే కారణంగా చెప్పుకోవాలి. నిరంతర విద్యుత్ కోసం సొంతంగా తెలంగాణ ఉత్పత్తిపైనా దృష్టి సారించడం వల్లనే ఇబ్బందులు లేకుండా పోయాయి. ఇప్పుడు ప్రగతిలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయితే ఇతర ప్రాంతాలకు కూడా అందించే అవకాశం వస్తుంది. అంతెందుకు పక్క రాష్ట్రమైన ఎపిలో నిరంతర విద్యుత్‌జోలికి వెళ్లడం లేదు. ఇదే ప్రధాన ఎజెండాగా ఇక దేశం మొత్తం ప్రచారం ఊపందుకోనుంది.

# ముందు రెడ్ల గొయ్యి... వెనక వైశ్యుల నుయ్యి

(మొదటి పేజీ తరువాయి)
స్థానిక పార్టీ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. కౌన్సిల్ చైర్పసన్ పదవికోసం క్యాంప్ రాజకీయాలకు రాష్ట్రంలో మొదటిసారిగా, జనగామ నాయకులు పావులు కదిపారు. జగిత్యాల మున్సిపల్ చైర్పసన్ పదవికి, చైర్పర్సన్ ను రాజీనామా చేసేలా ఇబ్బందులకు గురిచేసిన జగిత్యాల శాసన సభ్యులు, తమ పంతం నెగ్గించుకొని, వైస్ ఛైర్మన్ కు ఆ పదవిని అంటగట్టడంతో, రాష్ట్రంలో అనేక మంది అసంతృప్త స్థానిక సంస్థల నాయకులకు ఒక దారి చూపినట్లైంది. హైదరబాద్ చుట్టుప్రక్కల మునిసిపాలిటీలలో, కార్పొరేషన్ లలో కూడా అవిశ్వాస కుంపట్లు మొదలయ్యాయి.

**జనగామలో కుల రాజకీయాలు**

జనగామ మున్సిపల్ పీఠం రాజకీయాలు ప్రముఖ నాయకుడి తీరుపై తీవ్రమైన చర్చ రసవత్తరంగా సాగుతుంది. మున్సిపల్ చైర్ పర్సన్ పదవి కోసం విందు రాజకీయాలను నడుపుతున్న 'ఆ'నాయకుడి తీరుపై ఒక సామాజిక వర్గం గుంభనంగా ఏకమవుతున్నట్లు సమాచారం. జనగామ మున్సిపాలిటికి ఐదేళ్లు పని చేసే అవకాశం కలిగిన పీఠం మరొక నాయకురాలికి ఆశలు పుట్టించడం తెరవెనక చక్రం తిప్పుతున్న నాయకుడి వైఖరికి బలమైన వ్యాపార సామాజిక వర్గం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తుంది. జనగామ పట్టణంలో ఆర్య వైశ్య సామాజిక బలమైన ఓటు బ్యాంకును కలిగివుంది. వీరి ఓట్లను మలుపుకోవడానికి అన్ని పార్టీలు ప్రతీ ఎన్నికలలో తమదైన స్నేహపూరిత వ్యూహాలను అమలు చేస్తాయి.

నలభై ఏళ్లుగా రాజకీయాలలో ఉన్న పోకల లింగయ్య తన వైశ్య సామాజిక వర్గాలు తెరాసలోకి వచ్చాక ఆయనకు పూర్తి మద్దతుగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో తెరవెనక నాయకుడి ఆదేశాలను తుచ తప్పకుండా పోకల దంపతులు పాటిస్తున్నప్పటికీ, తన రెడ్డి సామాజిక వర్గం 'బండ'ను పీఠం ఎక్కించడంలోని మర్మం ఏమిటని బిసి వర్గాలు మేధోమధనం చేస్తున్నాయి. జనరల్ స్థానంలో తాము కూడా ఎందుకు అవకాశం పొంద కూడదని బిసి నాయకుల్లో ఆశలు మొలకెత్తుతున్నాయి. ఆర్థికంగా బలమైన ఆధిపత్య సామాజిక వర్గాలను తన గుప్పట్లో పెట్టుకుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల గోదారని ఈజీగా దాటేయచ్చని 'ఆ'నాయకుడు యోచిస్తున్నట్లు పలువురు గులాబీ కార్యకర్తలు అనుకుంటున్నారు. మున్సిపల్ పీఠం కైవశం చేసుకోవడానికి పదవీ బాధ్యతలు చేపట్టడానికి ముందే పోకల దంపతులు అన్ని సంప్రదాయాలు క్రమం తప్పకుండా పాటించినప్పటికీ పోకలను ఎందుకు పక్కకు జరపాలనుకుంటున్నారో ఆయనకే స్పష్టతలేదని గులాబీ దళంలో గుసగుసలు మొదలయ్యాయి.

ఐదేళ్ల కిందట తెరాస మున్సిపల్ ఛైర్మన్‌గా ప్రేమలతారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టే సందర్భంలో బండ యాదగిరి రెడ్డి మున్సిపల్ ఆవరణలో కిరోసిన్ చల్లుకొని అందరి దృష్టిని ఆకర్షించారు. ఐనప్పటికీ ప్రేమలతారెడ్డి ఐదేళ్లు తానే ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. చివరకు జడ్పీటీసీ ఎన్నికలలో జనగామ ఎమ్మెల్యేకు ఝలక్ ఇచ్చి భాజపాలో చేరడంతో అవాక్కయ్యాడు. తెర వెనుక నాయకుడు తన సామాజిక వర్గాన్ని రాజకీయంగా బలోపేతం చేసుకునే కార్యక్రమంలో భాగంగానే విందు రాజకీయాలకు అతను తెరలేపినట్లుగా వైశ్య గులాబీలు కార్యకర్తలు మండిపడుతున్నారు. తమ సామాజిక వర్గం బిడ్డకు బలవంతంగా పదవీ విరమణకు కుట్ర జరిగితే రానున్న ఎన్నికలలో తాము కూడా ఎటు మొగ్గు చూపి జోకాలనే యోచనలో ఉంటూనే చివరి వరకు వేచి చూసె ధోరణిలో వైశ్య వర్గం గుంబనంగా ఉన్నట్లు తెలుస్తుంది. మధ్యతంతర విందు రాజకీయాలను అదుపు చేసి ట్రబుల్ షూటర్ గా డైరెక్షన్ చేయాల్సిన వారే ట్రబుల్ మేకర్ సెల్ఫ్ గోల్ కు దారి వేస్తుమ్న 'ఆ'నాయకుడిపై సర్వత్రా వైశ్యులలో నిరసన వ్యక్తం అవుతుంది. ఏదేమైనప్పటికీ జనగామ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున ఐదేళ్లు పని చేసి తీరుతుందని లింగయ్య అనుచరులు ధీమాతో ఉన్నారు.

మరోవైపు మూడు రోజుల క్రితమే మున్సిపల్ చైర్మన్ పదవులకు అవిశ్వాస తీర్మానం కనీసం నాలుగేళ్ల గడవు విధిస్తూ తెలంగాణ ప్రభుత్వం కూడా జీఓ జారీ చేసినట్లు తెలియవచ్చింది. దీంతో 'బండ' వర్గం క్యాంపులో ఉన్న కౌన్సిలర్లుకు ఆనందం తాత్కాలికమేనని రాజకీయ పరిశీలకులు భావిసున్నారు. మరోవైపు 'బండ' దంపతుల అత్యుత్సాహం వల్ల జనగామలో గులాబీల ఓటు బ్యాంకు బొక్క పడేలా ఉందని తెలంగాణ ఉద్యమకారులు భావిస్తున్నారు. మరో రెండు రోజుల్లో క్యాంపు రాజకీయాలకు మొత్తానికి తెరపడనుందని వినికిడి.







## నీటిరంగంలో విప్లవం సాధించాం


దాదాపు 59 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఫుడ్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ 16.5 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో ఉంటుందన్నారు. మొదటి దశలో 450కోట్ల రూపా యలను పెట్టుబడి పెడుతుందని తెలిపారు. సెస్టైయినబల్ అగ్రి-వాల్యూ చైన్ వ్యాప్తంగా భారీ స్థాయిలో జీవనోపాధి అవకాశాలను ఇది సృష్టించనుందన్నారు. ఈ ఫ్యూచర్ రెడీ ఫెసిలిటీ సమగ్రమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను కలిగి ఉండటంతో పాటుగా ఐటీసీ యొక్క ప్రపంచశ్రేణి ఫుడ్ బ్రాండ్లు అయిన ఆశీర్వాద్ ఆటా సన్ఫీస్ట్ బిస్కెట్లు, బింగో చిప్స్ మరియు యిప్పీ నూడిల్స్ వంటి వాటిని దశల వారీగా ఉత్పత్తి చేయనుందన్నారు. మెదక్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఐటీసీ యొక్క పెట్టుబడులు, రాష్ట్ర తయారీ రంగానికి అదనపు విలువను జోడించడంతో పాటుగా సమ్మిళిత అగ్రి వాల్యూ చైన్స్‌కు మద్దతు అందించనుందన్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ఐటీసీ యొక్క నిబద్ధతకు అనుగుణంగా, మెదక్ యూనిట్ స్వచ్ఛ ఇంధనాన్ని తమ రూఫ్ టాప్ సోలార్ ఎనర్జీ మాడ్యూల్స్ ద్వారా ఉత్పత్తి చేయనుందన్నారు. ప్లాటినమ్, లెవల్ గ్రీన్ బిల్డింగ్, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చేత ధృవీకరించబడిన ఈ ప్రపంచశ్రేణి ఫ్యాక్టరీలో శాస్త్రీయంగా డిజైన్ చేసిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఉండటం చేత గరిష్టంగా నీటి పొదుపును అందించడంతో పాటుగా భూగర్భ జలాలపై ఆధారపడటం తగ్గుతుందని తెలిపారు. తద్వారా పర్యావరణంపై ఈ యూనిట్ ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు. మెదక్ లోని ఈ ఫెసిలిటీలో మహిళా భాగస్వామ్యం పెంపొందించాలనే ఐటీసీ యొక్క ప్రయత్నాలలో భాగంగా ఉంటుందన్నారు. ఈ ఫెసిలిటీతో మొత్తంమ్మీద ఫ్యాక్టరీ స్థాయిలో 50% మహిళలు విధులను నిర్వర్తిస్తున్నట్లవుతుందని తెలిపారు అనంతరం తెలంగాణాలో ఈ ఫెసిలిటీ ప్రారంభం గురించి ఐటీసీ లిమిటెడ్ చైర్మన్ భద్రాచలం మరియు బొల్లారంలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పేపర్ బోర్డ్స్ తయారీని మరింత వేగవంతం చేసేందుకు ఐటీసీ యొక్క ఇంటిగ్రేటెడ్ యూనిట్ భద్రాచలంలో 2వేల కోట్ల రూపాయల పెట్టుబడితో నూతన బాయిలర్ సాంకేతికతను ఏర్పాటుచేసిందని వివరించారు. దీని కారణంగా ఇంధనంగా బొగ్గుపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతుందన్నారు. దానితో పాటుగా మిల్లు యొక్క పునరుత్పాదక విద్యుత్ వాటా గణనీయంగా పెరిగి పల్స్ మరియు మిల్ సామర్థ్యం సైతం గణనీయంగా పెరుగుతుందన్నారు. సంస్థ యొక్క పేపర్ బోర్డ్స్ మరియు స్పెషాలిటీ పేపర్స్ వ్యాపారం కారణంగా పర్యావరణ అనుకూల అటవీకరణ కార్యక్రమాలకు సైతం తోడ్పాటునం దించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2,50,000 ఎకరాలు ఈ తరహా అడవులు ఉన్నాయని,. బహుళ పంటలను ప్రోత్సహిస్తూనే, రైతుల ఆదాయం మెరుగుపరుస్తూ మెరుగైన పర్యావరణ అనుకూల ఫలితాలను అందించే రీతిలో ప్రపంచవ్యాప్తంగా బెంచ్ మార్క్ చేయబడిన వ్యవసాయ-అటవీ కార్యక్రమాలకు కంపెనీ నేతృత్వం వహించిందని వివరించారు. ఐటీసీ యొక్క అగ్రి-బిజినెస్, వరి, జొన్న, తృణధాన్యాలు మరియు మిర్చి, పసుపు వంటి వంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పంటల అభివృద్ధి కోసం తెలంగాణాలోని రైతులతో అతి సన్నిహితంగా పనిచేస్తుందని,. ఈ కంపెనీ పెద్ద మొత్తంలో ఆహార పదార్థాలను రాష్ట్రం నుంచి సేకరించి ఎగుమతి చేయడం ద్వారా తెలంగాణా రైతులను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానిస్తుందన్నారు. డిజిటల్ సాంకేతికతల శక్తిని రైతుల చెంతకు తీసుకురావడంలో భాగంగా ఐటీసీ వినూత్నమైన ఫిజిటల్ నమూనా ఐటీసీ మార్స్- మెటా మార్కెట్ ఫర్ అడ్వాన్స్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ సర్వీసెస్- ను విడుదల చేసిందన్నారు. రైతుల అవసరాలను తీర్చే సొల్యూషన్ ఇంటిగ్రేటర్ ఇది




శ్రీ సంజీవప్పురి మాట్లాడుతూ "వ్యవసాయం, తయారీ మరియు సేవల రంగాలలో తెలంగాణాలో తమ కార్యకలాపాలను ఐటీసీ విస్తృతం చేస్తుందని తెలిపారు. ఈ రాష్ట్రం అందిస్తున్న అసాధారణ తోడ్పాటుతో పాటుగా ఇక్కడ ఉన్న అవకాశాలతో మేము మెదక్ లోని మనోహరబాద్ లో ప్రపంచశ్రేణి ఇంటిగ్రేటెడ్ ఫుడ్స్ మాన్యుఫాక్చరింగ్ మరియు లాజిస్టిక్స్ ఫెసిలిటీలో పెట్టుబడులు పెట్టామని తెలిపారు. పర్యావరణ అనుకూల మరియు సమ్మిళిత వృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటుగా పునరుత్పాదక శక్తి యొక్క విస్తృత శ్రేణి వినియోగాన్ని ప్రోత్సహించే బహుముఖ కార్యక్రమాలతో ఈ యూనిట్ పర్యావరణ అనుకూల కార్యకలాపాలకు ప్రతీకగా ఉంటుందని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు. తెలంగాణాలో విస్తృత శ్రేణిలో కార్యకలాపాలను ఐటీసీ లిమిటెడ్ నిర్వహిస్తుందన్నారు. కీలకమైన రంగాలలో గణనీయమైన పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తృతం చేసిందన్నారు. వైవిధ్యమైన వ్యాపార కార్యకలాపాలతో ఈ కంపెనీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన తోడ్పాటుదారులైనటు వంటి వ్యవసాయ, తయారీ, సేవల రంగాలకు అసాధారణ తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. తెలంగాణాలో ఐటీసీ యొక్క రెండు అతిపెద్ద పేపర్ తయారీ కేంద్రాలు పనిచేస్తుంది. నేడు రాష్ట్రంలో ఐటీసీ మార్స్ పర్యావరణ వ్యవస్థ 6 ఎఫ్పీఓలతో కలిసి పనిచేయడంతో పాటుగా 1600 మందికి పైగా రైతులకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు. దీనిని 15 కు విస్తరించడం ద్వారా రాబోయే సంవత్సరానికి 45 వేల మంది రైతులకు ప్రయోజనం కలిగించనున్నారు. ఐటీసీ యొక్క క్లైమెట్ స్మార్ట్ అగ్రికల్చర్ ప్రోగ్రాము వాతావరణ మార్పుల ప్రమాదాలకు వ్యతిరేకంగా రాష్ట్ర రైతులలో స్థిరత్వం పెంపొందించే లక్ష్యంతో బెటర్ కాటన్ ఇనీషియేటివ్ కింద 20500 ఎకరాలలో పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అందిస్తుంది. ఈ కార్యక్రమాలు 5400 మంది రైతులకు ఇప్పటి వరకూ ప్రయోజనం కలిగించడంతో పాటుగా వ్యవసాయ సాగు పరంగా ఖర్చు 20% తగ్గించింది. అంతేకాకుండా వరి సాగు పరంగా 25% నీటిని ఆదా చేయగలిగింది.. అదనంగా, రాష్ట్రంలో ఐటీసీ యొక్క వాటర్ స్టీవార్డ్ పిప్ ప్రోగ్రామ్ 83,500 ఎకరాలను కవర్ చేయడంతో పాటుగా మొత్తంమ్మీద 9 లక్షల క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం సృష్టించింది. రాష్ట్రంలో తమ సీఎస్ఆర్ కార్యకలాపాలను సైతం ఐటీసీ విస్తరించింది. వీటిలో మహిళా సాధికారిత, నైపుణ్యాభివృద్ధి, ప్రాథమిక విద్య పశు సంరక్షణ, ఆరోగ్యం,పారిశుద్ధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ వంటివి ఉన్నాయి.

## గ్రూప్-4 దరఖాస్తుల గడువును పొడిగించిన కమిషన్

**హైదరాబాద్,జనవరి30 (ప్రజామంటలు):** గ్రూప్-4 దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోమవారం తెలిపింది. వాస్తవానికి ఇవాల్టితో దరఖాస్తు



గడువు ముగియనుండగా.. ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు 8,47,277 దరఖాస్తులు చేసుకున్నారని, సోమవారం ఒకే రోజు 34,247 దరఖాస్తులు వచ్చాయని టీఎస్ పీఎస్సీ వివరించింది. గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్ పీఎస్సీ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. గత డిసెంబర్ 30 నుంచి జనవరి 30వ తేదీ వరకు దరఖాస్తులకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. అయితే, నోటిఫికేషన్ ద్వారా 8,180 పోస్టులను భర్తీ చేయనున్నది.

## రెవెన్యూ కార్యాలయంపై ఎసిబి దాడి

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ తాసిల్దార్

**నాగర్‌కర్నూలు,జనవరి30(ప్రజామంటలు):** కోడేరు రెవెన్యూ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ రైతు నుంచి విరాసత్ చేసేందుకు రైతు నుంచి రూ.10వేలు లంచంగా తీసుకుంటుండగా అధికారులు డెప్యూటీ తహసీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన చికిరాల వెంకయ్య నాలుగేళ్ల కిందట ఆరోగ్య సమస్యలతో మృతి చెందాడు. ఆయనకు రేకులపల్లి గ్రామం శివారులో సర్వేనంబరు 228.3.4.180 ఎకరా 12 గుంటల భూమి పట్టాభూమి ఉంది. భూమిని వెంకయ్య తనయుడు సాయిబాబా తన పేరిట విరాసత్ చేసుకునేందుకు గతేడాదిలో మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నాడు. అప్పటి నుంచి భూమి పేరిట మార్చుకునేందుకు అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో సైతం దరఖాస్తు చేసుకున్నా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌ను కలవాలని పంపారని.. డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తంను కలువగా.. అప్పుడు ఇప్పుడు అంటూ కాలం గడుపుతూ వచ్చాడు. చివరకు విసుగు చెందిన రైతు ఏమన్నా కావాలా? సర్ అడిగితే గత 20 రోజుల కిందట రూ.15వేలు ఇస్తేనే విరాసత్ చేస్తానని, లేకపోతే చేయనని డెప్యూటీ తహసీల్దార్ తెగేసి చెప్పాడు. రూ.8వేలు ఇస్తానన్నా వినలేదు. చివరకు రూ.10వేలకు ఒప్పందం చేసుకొని.. సాయిబాబా తన అన్న కుమారుడితో కలిసి ఏసీబీ అధికారులను ఆశ్రయించి గోడు వెల్లబోసుకున్నాడు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం 3.25 గంటల సమయంలో చీకిరాల నాగేంద్ర నుంచి డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం రూ.10వేలు తీసుకున్నాడు. ఆ తర్వాత అతన్ని పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ వివరించారు. పురుషోత్తంను మంగళవారం హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో హాజరు పరుచనున్నట్లు వివరించారు. దాడుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ ఏసీబీ ఇన్‌స్పెక్టర్ లింగస్వామి, నల్గొండ జిల్లా ఇన్‌స్పెక్టర్ వెంకటరావుతో పాటు మరో పది మంది సిబ్బంది పాల్గొన్నారు.

## పనిచేసిన జిల్లాలోనే మాజీ కలెక్టర్ అరెస్ట్

### పేదలకు డబుల్ ఇళ్ల కోసం ఆకునూరి మురళి ఆందోళన

### అరెస్ట్ చేసిన భూపాలపల్లి పోలీసులు

**భూపాలపల్లి,జనవరి30(ప్రజామంటలు):** తాను కలెక్టర్గ పనిచేసిన జిల్లాలోఏ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తాను ఐదు సంవత్సరాల క్రితం కలెక్టర్‌గా పని చేసిన సమయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు కేటాయించాలంటూ ఆయన లబ్దిదారులతో కలిసి ఆందోళన చేపట్టారు. 960 ఇళ్లను వెంటనే లబ్దిదారులకు ఇవ్వాలంటూ ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు మురళిని బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లోనూ ఆకునూరి మురళీ ఆందోళన కొనసాగించారు. మురళికి మద్దతుగా డబుల్ బెడ్ రూం లబ్దిదారులు, మహిళలు స్టేషన్‌కు తరలివచ్చారు. లబ్దిదారులకు ఇళ్లు కేటాయించే వరకు తాను ఆందోళన విరమించే ప్రసక్తి లేదని ఆకునూరు భీష్మించుకుని కూర్చోవటంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావారణం నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని గత కొంత కాలంగా ఆకునూరి మురళి తన నిరసన గళం వినిపిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ నిత్యం ఏదో ఒక సమస్యపై



ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు ఇవ్వాలని పోరాటం మొదలు పెట్టారు. ఇదే విషయమై పలుమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కలెక్టర్‌కు వినతిపత్రం కూడా ఇచ్చారు. ఇళ్లు నిర్మించి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా.. పేదలకు కేటాయించటం లేదని ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో భూపలపల్లిలో సోమవారం ఆందోళన చేపట్టగా.. పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## ఇసుక అక్రమ తరలింపుపై ఉపేక్ష

### భూగర్భ జలాలకు తీరనినష్టం

**ఆదిలాబాద్,జనవరి 30(ప్రజామంటలు):** జిల్లాలో ఎక్కడా రెండు మీటర్లకు పైగా నిల్వలు లేవు. అయినా ఈ రవాణా ఆగడం లేదు. జిల్లాలో 15 గ్రామాల పరిసరాల్లోంచి ఈ ఇసుక దందా సాగుతున్నది. నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. ఈ ప్రాంతంలో నలుగురిని కాపలా ఉంచుతారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 400 నుంచి రూ.500 వసూలు చేస్తారు. చలికాలంలో ప్రారంభమయ్యే ఈ అక్రమ వ్యవహారం ఎండాకాలం వరకు కొనసాగుతుంది. మొదట నదినుంచి తీసుకెళ్లే ఇసుకను ఓచోట డంప్ చేసి,అవసరమైన వారికి విక్రయిస్తారు. ఇసుక అక్రమ రవాణాపై తనిఖీలు నిర్వహిస్తున్నామని రెవెన్యూ అధికారులు చెబు తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని,. ఆయా ప్రాంతాల్లో నిఘా పెట్టామని చెబుతున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. జిల్లాలో సహజ సిద్దంగా ఇసుక లభ్యత ఉన్నా క్వారీలకు అవకాశం లేదని ఉన్నతాధికారులకు మైనింగ్ అధికారులు గతంలో నివేదికలు ఇచ్చారు. భూమి నుంచి రెండు మీటర్ల లోపే ఇసుక నిల్వలు ఉన్నాయని, దీంతో క్వారీలు ఏర్పాటు చేసే అవకాశమే లేదని కలెక్టర్‌కు నివేదించారు. నదిపరీవాహక ప్రాంతాల నుంచి ఇసుకను తోడితే భూగర్భజలాలు ఇంకిపోతాయని, రైతులకు సాగునీటి సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. దీంతో అధికారికంగా ఇసుక క్వారీలకు అనుమతులు లభించలేదు. దీనిని ఆసరా చేసుకుని అక్రమార్కులు దందాకు తెరలేపారు. ఆయా ప్రాంతాల్లో లక్షల్లో దందా కొనసాగుతుండగా, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. రైతులకు సాగునీటికి, స్థానికులకు తాగునీటికి ఇబ్బందులు ఎదురవు తున్నాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమార్కుల దందా కొనసాగుతున్నా, అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక పనులకు కాంట్రాక్టర్లు మంచిర్యాల జిల్లా గోదావరి నుంచి ఇసుకను తీసుకువస్తారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో భవనాలు, ఇతర నిర్మాణాలకు అవసరమైన ఇసుకను పెన్‌గంగ నది నుంచి అక్రమంగా తరలిస్తారు. అధికారికంగా ఎలాంటి అనుమతులు లేకున్నా, దళారులు ఈ దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలో మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని పిప్పల్‌కోటి నుంచి 60 కిలో మీటర్లు భీంపూర్, జైనథ్, బేల మండలాల మీదుగా పెన్‌గంగ పరీవాహక ప్రాంతం ఉన్నది. వానకాలంలో ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పరీవాహక ప్రాంతాల్లో భారీగా ఇసుక నిల్వలు పేరుకు పోతాయి. డిసెంబర్‌లో ప్రవాహం తగ్గడంతో అక్రమార్కులు ఇసుక నిల్వలపై కన్నేస్తారు. జైనథ్ మండలం డొల్లార, పెండల్‌వాడ, కౌర, అనంత్‌పూర్, బేల మండలంలోని సాంగిడి, బెదోడ, కామ్‌గార్‌పూర్, కొద్దూర్, మాగ్లూర్‌కు ఇసుక తీసుకపోతారు. భీంపూర్ మండలం గొల్లఘాట్, తాంసి (కే), వడూర్, అంతర్‌గాం, గుబిడి గ్రామాల్లో నది ప్రవహించిన చోటు నుంచి ఇసుకను తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. అసలు నది ప్రవహించే చోట భూమి నుంచి రెండు మీటర్ల పైన ఇసుక నిల్వలు ఉంటేనే అధికారికంగా అనుమతులు ఉంటాయి.

## బంగారు తెలంగాణకు మోకాలడ్డు

### కాంగ్రెస్,బిజెపి తీరుపై మండిపాటు

**కరీంనగర్,జనవరి30(ప్రజామంటలు):** సాధించుకున్న స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ నేత నారదాసు లక్ష్మణ్ రావు అన్నారు. 14ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ అని అన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలు సాకారం అవుతున్నాయని, వీటిని చూసి తట్టుకోలేని కాంగ్రెస్,బిజెపి వారు విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి బంగారు తెలంగాణకు మోకాలడ్డుతున్నది కాంగ్రెస్,బిజెపిలేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 42 రోజుల సకల జనుల సమ్మెలో ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు పాటు ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారమే సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ వారు కోర్టుకెక్కిన విషయం మరువార దన్నారు. గిరి జనులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు చూస్తే గతంలో ఎప్పుడయినా ఇలా చేశారా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించుకోవాలన్నారు.

## ఉద్యాన పంటలతో లాభాలు మెండు

### కచ్చితమైన ఆదాయం వస్తుందని భరోసా

**సిద్దిపేట,జనవరి30(ప్రజామంటలు):** ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని, అందుకే రైతులందరూ ఆయా పంటల వైపు దృష్టిసారించాలని ఉద్యానశాఖ అధికారులు అన్నారు. ఉద్యాన పంటల ద్వారా రైతులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉండదని, కచ్చి తంగా రైతులకు ఆదాయం వస్తుందన్నారు. అధికారులే రైతు భూమిని పరిశీలించి, పరీక్షలు చేసి, అందులో ఏ పంటలను సాగు చేయాలో, ఎంత ఖర్చు వస్తుందో ముందే అవగాహన కల్పిస్తారని, కాకపోతే రైతులు అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అనేక రకాలుగా సబ్సిడీలను అందిస్తుందన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో రైతులు ఉద్యాన పంటలవైపు మొగ్గు చూపాలని, వివరాల కోసం స్థానిక ఉద్యాన అధికారు లను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతదిగుబడి వస్తుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి, మిర్చి పంటలను నమ్ముకుని, వాటిని సాగు చేస్తూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రసాయనిక ఎరువుల రహిత పంటను పండించడం ద్వారా ఊహించిన దానికంటే అద్భుతమైన ఫలితం వచ్చిందని, తద్వారా రైతు మరింతగా లాభం పొందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పంటలను రైతులు సాగు చేసుకుని ఆదాయాన్ని గడించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఉద్యాన పంటల సాగుకు ఎకరాలు అవసరం లేదని, కనీసం 20 కుంటల వ్యవసాయ భూమి, నీటి వసతి ఉంటే చాలన్నారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ: నలుగురికి గాయాలు

**జనగామ,జనవరి30(ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి వద్ద పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం రఘునాథపల్లి వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. దీంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రాయాణికులను ఇతర వాహానాల్లో వారి గమ్యస్థానాలకు పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళేశ్వరంతో మారుతున్న దశ

### రైతు పథకాలతో దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే

**కరీంనగర్,జనవరి30(ప్రజామంటలు):** రైతును రాజు చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ఎకరాకు రూ.5వేలు అందించేందుకు నిర్ణయించాక రైతులు ఆసరా వచ్చిందని ఎమ్మెల్యే సతీష్ తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్, టీడీపీ అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసులు వేయించాయని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో సాగునీటి రంగంలో మార్పు వచ్చిందని చెప్పారు.రాబోయే మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలువబోతోందని అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తరలిస్తామని కెసిఆర్ చెప్పడమే గాకుండా ఆ మేరకు పనులు చేయిస్తున్నారని తెలిపారు. గోదావరిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్నప్రాజెక్టుతో సాగు, తాగునీటికి డోకా లేదని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉత్తర తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఏడాదిలో రెండు పంటలకు ఢోకా ఉండదని అన్నారు. రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, విత్తనాలకు పెట్టుబడులతో ఓపీ, బీసీ, ఎస్సీ అనే తేడా లేకుండా రైతును రైతుగా కుల, మత బేధాలు లేకుండా సీఎం కేసీఆర్ ఎకరాకు రెండు పంటలకు రూ.పదివేలు పెట్టుబడుల కోసం చెల్లించడం దేశంలో ఎక్కడా లేదన్నారు.

# భారత్ జోడోయాత్ర విజయవంతం

**తరిగొప్పుల జనవరి 30 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు అర్జుల అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్ర కార్యక్రమం



విజయవంతంగా పూర్తయిన సందర్భంగా బాణసంచా పేల్చి కేక్ కట్ చేసినరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు 3,570 కిలోమీటర్ల 75 జిల్లాలు 14 రాష్ట్రాల ప్రజల కష్టాలను విని ప్రజలను ఏకం చేసి కాశ్మీర్ లోని శ్రీనగర్ లో ఈ యాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడవత్ సంపత్ నాయక్, తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మగలబోయిన యాదగిరి, బృంగి శివకుమార్, పల్సాని కుమార్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దామెర జయరాజ్, యాటిల్లి ప్రభాకర్, దామెర లూకా, సిద్ధులు, సాయి రెడ్డి, అర్జున్, గాదేపక్ శీను, మహేష్, పింగిలి రజినీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత తరగతులకు బోధించం

**భాషా పండిట్లు**

**మెదక్ జనవరి 30 (ప్రజామంటలు):** ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి హామీ మేరకు భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ ఇవ్వాలని, ఇటీవల విడుదల



చేసిన పదోన్నతుల్ల షెడ్యూల్లో అవకాశం ఇవ్వాలని కోరుతూ పండిత జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత తరగతులకు బోధన నిలిపివేస్తూ, మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం సమర్పించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లు ఉండాలి. కానీ భాష పండితుల విషయంలో అధికారులు వివక్షత చూపుతూ, వెట్టి చాకిరి చేస్తున్నామని సందర్భంగా పండితులు వాపోయారు. వెంటనే పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని లేనియెడల ఆమరణ దీక్షకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భాషా పండితులు పాల్గొన్నారు.

## పుప్పాల నాగరాజుకు

# జాతీయ సేవ పురస్కారం

**కొరుట్ల జనవరి 30 (ప్రజామంటలు):** సామాజిక సేవా కార్యక్రమాలలో నిత్యం చురుకుగా పాల్గొంటూ,గత కొన్ని సంవత్సరాలుగా కోరుట్ల సేవాదళ్ సంస్థను స్థాపించి రక్త దాతలను సేకరిస్తూ రక్తం అవసరం ఉన్నవారికి ఆపదలో



ఆదుకుంటూ,అన్నం పరబ్రహ్మ స్వరూపం నినాదంతో నిత్యం ఏదేని కార్యక్రమంలో మిగిలిన అన్నం ను అవసరం ఉన్న నిరుపేదలకు అందిస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజును గుర్తించి యువచైతన్య వెల్ఫేర్ సొసైటి హుస్నాబాద్ వారు స్వామి వివేకానంద మరియు సుభాష్ చంద్రబోస్ ల జయంతి ఉత్సవాల సందర్భంగా స్ఫూర్తి సేవా రత్న జాతీయ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, ప్రపంచ ప్రఖ్యత నృత్య కళాకారిణి డాక్టర్ వెంపటి శ్రావణి, యువచైతన్య సొసైటి వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, కళ్లెం లక్ష్మణ్, జోన్నగొని యాదగిరి గౌడ్,సొసైటి అధ్యక్షులు వలబోజు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



**తరిగొప్పుల తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్వో హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాము తాసిల్దార్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.**

# బుగ్గారంలో ఎండిసి నిర్మాణం చేస్తాం

**మండలం ఏర్పడి ఆరున్నర ఏండ్లు**

**ఒక్క కార్యాలయం కూడా నిర్మాణం కాకపోవడం బాధాకరం**

**ఫిబ్రవరి 5న మండల అభివృద్ధి కమిటి (ఎండిసి) నిర్మాణం**

**స్పష్టం చేసిన చుక్క గంగారెడ్డి**

**బుగ్గారం జనవరి 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారంలో మండల అభివృద్ధి కమిటీ నిర్మాణం చేయనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు పోరాటం చేయక తప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు పాత నియోజకవర్గ కేంద్రమైన బుగ్గారం ను మండల కేంద్రం గా ఏర్పాటు చేసి ఆరున్నర ఏండ్లు గడుస్తున్నా ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా నిర్మాణానికి నోచుకోకపోవడం బాధాకరం అన్నారు. ఒకే ఒక్క ఎంఆర్సీ భవనం నిర్మిస్తే అదికూడా ఎంపిపి కార్యాలయంగా కబ్జాకు గురి కావడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ఎస్సీ, ఎస్టీ హాస్టల్ భవనంలో తహసీల్దార్



కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో (దవాఖాన లో) పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి అరేండ్లుగా అలాగే కొనసాగించడం వలన విద్య – వైద్యానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బుగ్గారం మండల కేంద్రంలో భూ – కబ్జాలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల బాగోతాలకు, దొంగ పట్టాలకు, నాయకుల పేరిట లావని పట్టాలకు, తప్పుడు కేసులు బనాయించేందుకు భూమి దొరుకుతుంది కానీ, మండల కార్యాలయాల నిర్మాణానికి భూమి దొరకడం లేదనడం ప్రజలను ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. నిస్వార్థంగా, రాజకీయాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా కేవలం మండల అభివృద్దే ధ్యేయంగా కృషి చేసేవారినే, మండల సమస్యలపై పోరాటం చేయగలిగే వారినే ఈ ఎండిసి లో సభ్యులుగా చేర్చుకోవడం జరుగుతుందన్నారు. బుగ్గారం మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి రాజకీయ పార్టీ పక్షాన ఇద్దరు సభ్యులను మండల అభివృద్ధి కమిటీలో నియామకం చేయనున్నట్లు ఆయన వివరించారు. అవసరాన్ని బట్టి మరి కొందరిని ఆయా గ్రామాల నుండి రాజకీయాలకతీతంగా చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ కి చెందిన మండల అధ్యక్షులు బుగ్గారం మండలంలోని ప్రతి గ్రామం నుండి ఇద్దరు సభ్యులను ఎంపిక చేసి ఈ మండల అభివృద్ధి కమిటి కి ఫిబ్రవరి 3 లోపు పంపాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 5న బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ నిర్మాణం జరుగుతుందని ఆయన సూచించారు.

## అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను

# నెరవేర్చేదాక పోరాటం

**జనగామ జనవరి 30 (ప్రజామంటలు):** తల్లిదండ్రులను కోల్పోయి ఏదిక్కు లేక బాధపడే అనాథ పిల్లల్లోని ఆవేదన అంతా ఇంతా కాదని, ఏడేళ్ల క్రితం అనాథ పిల్లలకు అమ్మ నాన్న ప్రభుత్వమేనని, వారి సమగ్ర అభివృద్ధికి ఒక విధానాన్ని రూపొందించాలని, వారి విద్య, సంరక్షణ,



ఉపాధి, హక్కులు, అవకాశాల కల్పనలో ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని జీవితంలో స్థిరపడేలా ఉపాధి కల్పిస్తాం, ప్రతి జిల్లాకు ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేస్తాం, స్మార్ట్ కార్డులు, ప్రత్యేక రక్షణ చట్టాలను, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అనేక హామీలిచ్చిన కెసీఆర్ ఏడున్నర సంవత్సరాలు దాటిన ఆ హామీలను పట్టించుకోకపోవడం దారుణమని, తరతరాలుగా అనాథల జీవితాల్లో కమ్ముకొని ఉన్న చీకట్లను తొలగించి వెలుగులు నింపెందుకు ఆదరణ కరువై, బ్రతుకు బరువై, భారమైన వారి జీవితాలకు భరోసానందించేందుకు అరిగోస దీక్షతో ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమయ్యామని ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్పి (స్టే) ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగలు అన్నారు. లింగాల గణపురం మండలం నుండి సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే అనాథ పిల్లల అరిగోసదీక్షకు అనాథలులతో తరలి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అనాథ పిల్లలందరిని రాష్ట్ర బిడ్డలుగా గుర్తించి సంరక్షణ బాధ్యతతో ప్రభుత్వమే తల్లిదండ్రుల పాత్ర పోషిస్తుందని చెప్పి ఇచ్చిన హామీలకు కట్టుబడకుండ అనాథ పిల్లలను విస్మరించడం ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. ఎవరూ లేరని, అడగలేరనేనా ఈ నిర్లక్ష్యం, అనాథలకు అండగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మేము ఉంటామని ప్రభుత్వం మీద తన హామీలను అమలు చేసి అన్ని విధాలుగా ఆదుకునేంతవరకు వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అనాథ పిల్లలు అదేర్యపడొద్దని మీకు అండగా మేము ఉంటామని తెలిపారు. అనాథ పిల్లల అభ్యున్నతి కోసం ఉద్యమిస్తామని తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం మీద ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనాథలు సంధ్య, శ్రావణి, ఉమేష్, ఉదయ్, మహేందర్, విజయ్, అఖిల, స్వప్న, దివ్య, వాణి, ప్రసాద్, శేఖర్, కరుణాకర్, బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉన్నతమైన వృత్తి జర్నలిజం

**కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

జనగామ జనవరి 30 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని పాత్రికేయుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగుల శిబిరం ఏర్పాటు చేసినట్లు, ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కలక్టర్ సి. హెచ్.శివలింగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగుల కార్యక్రమంలో ప్రత్యేక క్యాంపుల ద్వారా పాత్రికేయులకు, వివిధ వర్గాల వారందరికీ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బఫర్ టీం ద్వారా జర్నలిస్టులకు ఈ సౌకర్యం కల్పించామని అన్నారు. సమాజంలో అత్యున్నతమైన వృత్తి జర్నలిజం అని వృత్తిలో భాగంగా పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయుల ఉండాలని వివిధ సమస్యలపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టివిలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వారు కృషి ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన అన్నారు, జిల్లాలో (26) టీం ల ద్వారా కంటి వెలుగుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటి వెలుగుల కార్యక్రమం కొనసాగుతుందని ఇంకా వైద్య పరీక్షలు చేసుకొని వారు వెంటనే సంబంధిత క్యాంపులకు వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. పాత్రికేయులతోపాటు జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య కంటి వైద్య పరీక్షలు



నిర్వహించుకున్నారు. వైద్యులు సూచనల మేరకు ప్యాంట్ ఉన్న పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ ద్వారా గ్లాసులు పంపిణి చేశారు. ఈ వైద్య పరీక్షల్లో పాత్రికేయులు కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.మహేందర్, అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ పి. సుగుణాకార్ రాజ్, మల్లారెడ్డి, వెంకటస్వామి, భాస్కర్ గణేష్, శ్రీనివాస్ రెడ్డి, మధు, రాము, తదితర జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.

## టీచర్స్ కు ఆన్లైన్లో అప్లికేషన్

# గడువును ఫిబ్రవరి ఒకటి వరకు పొడిగించిన ప్రభుత్వం

**హన్మకొండ జనవరి 30 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా ఆన్లైన్లో అప్లికేషన్ చేసే తేదీ ని పొడిగించింది. తాజాగా జారీ చేసిన సూచనల మేరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసే తేదీని, ఒకటో తారీకు ఫిబ్రవరి 2023, వరకు పొడిగించినట్లు, హన్మకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయం తెలిపింది. ఏమైన డీటెయిల్స్/ సవరణలు ఎంటర్ చేయాలనుకున్న ఉపాధ్యాయులు.. వారి వారి సర్టిఫికెట్లను అప్లోడ్ చేయడానికి మెడికల్ బోర్డు సంబంధించిన ప్రిఫరెన్షియల్ క్యాటగిరి యాజ్ పర్ రూల్-07, ప్రకారం ఎడిట్ చేసిన హార్డ్ కాపీ లను సంబంధిత ఇన్స్ట్రక్టింగ్ ఆఫీసర్ ద్వారా డి.ఓ. లకి అందజేయాలని తెలిపింది.

# గాంధీ వర్ధంతి, కార్పొరేటర్ నివాళులు

**సికింద్రాబాద్ రాంగోపాల్ పేట్ డివిజన్ జనవరి 30 (ప్రజా మంటలు):** మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని సికింద్రాబాద్ ఎంజీ రోడ్డు లోని గాంధీజీ




విగ్రహానికి పూలతో నివాళులు అర్పించారు స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పురూరువారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్ మరియు పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత నేత్ర వైద్య శిబిరం.

**వైద్య శిభిరానికి విశేష స్పందన**

**306 మందికి వైద్య పరిక్షలు**

**ఇబ్రహీంపట్నం జనవరి 30 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోనీ వేములకుర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో







ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యశిభిరం ను సర్పంచ్ సున్నం నవ్యశ్రీ, మెట్ పల్లి డివిజన్ లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కోట గంగజీవన్, ఇబ్రహింపట్నం లయన్స్ అధ్యక్షుడు ఎలేటీ చిన్నరెడ్డి సభ్యులతో కలిసీ పారంభించారు. కరీంనగర్ రేకుర్తి వైద్యులు ప్రభాకర్ 306 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 80 మందికి ఆపరేషన్ అవసరం కాగా 40 మందిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. మిగతా 40 మందిని రెండవ విడతలో తరలించనున్నారు. నేత్ర వైద్యశిభిరంకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో యామపుర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, ఉపసర్పంచ్ అసతి పెద్ద రాజం, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, కోశాధికారి గూడ ముత్యం రెడ్డి, జాయింట్ సెకరేటరి ఆరె రమేష్, సభ్యులు నాంపల్లి రమేష్, జేడీ సుమన్, నోముల రంజిత్, బొమ్మెన గణేష్, బోనాగిరి భుమెష్, గూడూరు శ్రీకాంత్, కోటగిరి రమేష్, రెబ్బటీ రాజశేఖర్, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, గుమ్మల నరేష్, తలారీ అనంద్, భోరిగాం మహేష్, ఎఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20 వేల ఆర్థిక

# సహాయం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ జనవరి 30 (ప్రజామంటలు):** జనగామ మండలం వెంకీర్యాల గ్రామంలో కీర్తి సిద్దులు ముదిరాజ్ ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి అనారోగ్యంతో బాదపడుతున్న విషయం తెలుసుకుని కాంగ్రెస్ నాయకులు ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం సిద్దులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. వెంటనే 20 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మెరుగయిన



వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ సంబంధిత వైద్యులతో మాట్లాడారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గ్రామ నాయకుల ద్వారా 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఉల్లెంగుల వైకుంఠం, వెంకీర్యాల ఎంపీటీసీ కొమ్మరాజుల సాలమ్మ-అంజయ్య, కళ్లె ఉప్పలయ్య, వెంకీర్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు మద్దెల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి కుమార్, కొమ్మరాజుల పర్శరాములు, కళ్లె ఐలయ్య, ఈర్ల లక్ష్మణ్, బ్రహ్మ, ఉప్పల స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కళ్లె రాజేందర్, తేలు వెంకటేష్, గొల్లపల్లి భిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి

**హన్మకొండ జనవరి 30 ( ప్రజామంటలు):** మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గాంధీ వర్ధంతిని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సెంట్రల్ జోన్ డీసీపీ బారీ, ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, అదనపు డీసీపీ సంజీవ్ తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయుడు జమీరుద్దీన్ సేవలు మరువలేనిది

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** కొద్ది రోజుల క్రితం విధులు నిర్వహిస్తుండగా దురదృష్టవశాత్తు వరద ప్రవాహంలో గల్లంతై, మరణించిన పాత్రికేయుడు జమీరుద్దీన్ సంస్మరణగా టౌన్ హాల్ లో ఉర్దూ పాత్రికేయుల



ఆధ్వర్యంలో జరిగిన ముషయిరా కార్యక్రమంలో జమీరుద్దీన్ తల్లికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తనవంతుగా రూ.50,000 అందించి ఆమెకు అండగా నిలిచారు. జమీరుద్దీన్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గద్దె కూల్చివేత దారుణం

**తాళ్లపల్లి వెంకటస్వామి**

**జనగామ జనవరి 30 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం, స్టేషన్ ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో, ఉద్దేశ్య పూర్వకంగానే ఈ ప్రభుత్వం రెవెన్యూ అధికారుల చేత బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న కూల్చి వేయించారని బిఎస్పి జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించి





మాట్లాడుతూ.... బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గద్దెను కూల్చడం, దొరల ప్రభుత్వం అహంకార చర్యగా, బహుజనుల వీరులను కనుమరుగు చేసే కుట్రగా అభిప్రాయపడ్డారు. గద్దెను కూల్చేయించిన ఈ ప్రభుత్వమే మళ్లీ నిర్మించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని, భవనానికి కూడా స్థలం కేటాయించి కట్టించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని ఉంటున్న పెదవాళ్లను సైతం అధికారులతో బెదిరించి అక్కడి నుండి ఖాళీ చేయ చూసిస్తున్నారని, వాళ్లకు పట్టాలు కేటాయించినా ఈ దుర్మార్గం ఏంటని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, ఘన్పూర్ నాయకులు నీరటి అభిలాశ్, రంజిత్, రాకేష్, అజయ్, బివిఎఫ్ చిల్పూర్ కన్వీనర్ జీడీ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీకి నివాళులు అర్పించిన కృష్ణవేణి స్కూల్ స్టూడెంట్స్

**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** మహాత్మాగాంధీ 75 వ వర్ధంతి సందర్బంగా గాంధీ ఆసుపత్రి వద్ద ఉన్న భారీ గాంధీ విగ్రహం వద్ద న్యూ భోలక్ పూర్ కృష్ణానగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బాపూజీ కి ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని అహింసా పద్దతిలో పోరాడి తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు లాంటి గొప్ప నేత ప్రపంచంలోనే మరెవ్వరు లేరని స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల



శ్రీనివాసులు ఈ సందర్బంగా పేర్కొన్నారు. మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, వినోద్ కుమార్, శేఖర్, జ్యోతి, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం శ్రీ భక్త మార్కండేయ మహామందిరం

**ఫిబ్రవరి 02వ నుంచి 6వ వరకు ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు**

**జగిత్యాల జనవరి 30 ( ప్రజామంటలు):** పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. (47)వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాత, శ్రీ భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామంజనేయ స్వామి, దత్తాత్రేయుడు, గణపతి స్వామి, హనుమాన్ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే గురువారం 02 ఫిబ్రవరి 2023 నుంచి ఈ నెల 06వ తేదీ వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రామ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు గురువారం ఉదయం 8.05 ని'లకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుషష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి సామూహిక విష్ణు సహస్రనామం ధ్వజారోహణంతో పాటు శుక్రవారం ఉ"8:00ని"లకు గాయత్రీ మాతకు పంచామృత అభిషేకం, అగ్ని ప్రతిష్ట,గణపతి హావనం, 6:15ని'లకు పునర్వసు నక్షత్రమున శివపార్వతుల కళ్యాణ మహొూత్సవం సామూహిక లలిత సహస్రనామ పారాయణం, మాతలచే కుంకుమ పూజ, బలిహారణ రాత్రి అన్నదానం మరుసటి రోజు మంగళవారం శనివారం ఉదయం 8:00గం"లకు స్థాపిత దేవతల హావనం, మాన్యుసూక్తి హవానం, సాయంత్రం 5-00 గం'లకు సామూహిక శివ సహస్రనామం, బలిహారణ, డోలోత్సవం, వేద సదస్సు, రాత్రి అన్నదానం అలాగే ఆదివారం ఉదయం 9:00 గం' లకు రుద్రాభిషేకం, సా"5:00గం"లకు సామూహిక శ్రీరామ రక్షా స్తోత్రం, రుద్ర హావనం, పంచసూక్త హవనం, బలిహారణ, వసంతోత్సవం, రాత్రి దీపాలంకరణ, అన్నదానం తదనంతరం




సోమవారం హావనం, బలిహారణ, మధ్యాహ్నం 12-00 గం'లకు పూర్ణాహుతి, అన్నదానం, సాయంత్రం 5-00గం'లకు నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రోక్షణ రాత్రి 8-00 గం'లకు పల్లకిసేవా ఏకాంత సేవా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నామని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, మార్కండేయ నగర్ జగిత్యాల నిర్వాహకులు తెలిపారు.

## జంతర్ మంతర్ దీక్షలో పాల్గొన్న కోరుట్ల జన సమితి నాయకులు

**ఇబ్రహీంపట్నం జనవరి 30 (ప్రజామంటలు):** న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రో. కోదండరాం సోమవారం చేపట్టిన మౌన నిరసన దీక్షలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మరియు కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి కంతి మోహన్ రెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో మన వాటా, విభజన హామీల సాధన కొరకై తెలంగాణ వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత కూడా పోరాడవలసి రావడం దురదృష్టకరమన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం కోసం కాకుండా తన కుటుంబం కోసం మాత్రమే తాపత్రయ పడటం వల్ల కేసీఆర్ పై పోరాడటానికి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో దీక్ష చేపట్టవలసి వచ్చిందన్నారు. ప్రో: కోదండరాం గారి మౌనదీక్షలో పాల్గొన్న వారిలో తెలంగాణ జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్, కార్యదర్శి చింతకుంట శంకర్, కోరుట్ల, మెట్ పల్లి మండల అధ్యక్షులు శనిగారపు అశోక్, పసునూరి శ్రీనివాస్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు జిల్ల పెల్లి దిలీప్, యువజన సమితి నాయకులు వన్నెల శశి, నాయకులు రెబ్బటి మల్లయ్య, శ్రీపాద లక్ష్మీ నర్సయ్య, కలాల ప్రవీణ్, నాచుపల్లి తిరుపతి, అల్లాడి మణిదీప్, కేశపాక తరుణ్, విజయ్ తదితరులు ఉన్నారు.



## షెడ్యూల్ కులాల వసతి గృహ విద్యార్థులకు 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ దావ వసంత

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా వారి అధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మరియు అడిషనల్ కలెక్టర్. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన విద్య కొరకు ఒక్కో విద్యార్థి పై లక్ష కు పైగా ఖర్చు చేస్తుంది. తల్లి దండ్రుల ఆశయాలు నెరవేర్చే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడి చదవాలి. క్రీడలతో స్నేహ భావంతో,మానసిక ఉల్లాసం పెంపొందుతాయి అని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ మాదిరిగా దళిత బిడ్డలు ఎదగాలని అనేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అసమానతల తగ్గుతాయి అనేది ముఖ్యమంత్రి భావన. క్రీడల ద్వారా ఏకాగ్రత,ప్రశ్నించే తత్వం ఏర్పడుతుంది తద్వారా ఏ పోటీ పరీక్షలు లేదా కటిన పరిస్థితులలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ లు చుక్క నవీన్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, బండారి నరేందర్, వల్లేపు మొగిలి, దూమాల రాజ్ కుమార్, పవన్, చెట్ పల్లి సుధాకర్, యూత్ అధ్యక్షులు గిరి, వంశీ, క్రాంతి, రాజేష్, రహ్మాన్, మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.



## ఆలయం నిర్మాణానికి రూ. 50 వేల సహాయం

**తరిగొప్పుల జనవరి 30 (ప్రజామంటలు):** మండలంలోని జాలూబాయి తండా గ్రామానికి చెందిన సేవకులు మరియు వైష్ణవి దేవి ఆలయం నిర్మాణానికి జనగామ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి పాల్గొని తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు అందజేసినారు. ఈ సందర్భంగా ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... దేవాలయ నిర్మాణానికి అహర్నిశలు పాటుపడుతూ వారికి ఎప్పటికీ వెన్నంటి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతియ జనతా పార్టీ మండలా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు లీగల రామ్మోహన్ రావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రామ్ కోటి నాయక్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మైపాల్ ముదిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఏడేల్లి రామ్ నర్సింహారెడ్డి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రాజు నాయక్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్పతి నాయక్, బూత్ అధ్యక్షులు లక్పతి, రమేష్ స్వామీజీ, జాల్ బాయ్ తండా గ్రామ సర్పంచ్, జనగామ పట్టణ యువమోర్చా అధ్యక్షులు ఆకుల క్రాంతి, యువమోర్చా మండల ఉపాధ్యక్షులు రాజు యాదవ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు - మన బడి కార్యక్రమం, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల చలిగల్ మరియు తాటి పెల్లి గ్రామాలలో "మన ఊరు - మన బడి" కార్యక్రమంలో





బాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి,తాటిపెల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచులు రత్నమాల శంకర్, గంగనర్సు రాజన్న, ఉప సర్పంచ్ లు పద్మ తిరుపతి, గణేష్, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**ఎస్.ఐ. పరమేష్**

**ఎల్కతుర్తి జనవరి 30 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఇందిరా నగర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సదస్సు




ఏర్పాటు చేసిన సర్పంచ్ కడారి రమ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామంలో కుల బహిష్కరణ లాంటి దేవుని గుడిలో కి ప్రవేశం లేదని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసులకు సమాచారం తెలుపాలని మన పిల్లలకు విద్య అవసరమని విద్యతోపాటు సమాజం పైన అవగాహన కలిగి ఉండాలని స్కూల్లో కూడా కులాల గురించి కులాల పట్టింపులు పంచాయతీలు ఉండకూడదని అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్తు దెబ్బతినేలా ఉండకుండా చూడవలసిన బాధ్యత పెద్దలేదేనని సూచించారు. ఇంద్రనగర్ సర్పంచ్ రామప్రసాద్, ఎంపీటీసీ రజిత ఆర్ఐ శ్రీధర్, వీఆర్ఏ రవి, డీలర్ రాజారాం, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## హమాలీబస్తీలో ఉచిత వైద్య ఆరోగ్య, ఔషద శిభిరం

**577 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**

**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** పద్మారావునగర్ హమాలీబస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య ఔషద శిభిరంలో 577 మందికి ఉచిత వైద్య పరీక్షలు



నిర్వహించి, మందులను అందచేశారు. కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపు లో నారాయణ మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్, గైనకాలజీ, జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ విభాగాలకు చెందిన వైద్యులు ఈసందర్బంగా పేషంట్లకు బీపీ, బ్లడ్, షుగర్, ఈసీజీ, ఫిజియోథెరపీ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 వరకు జరిగిన క్యాంపులో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పోరేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, వైద్యులు, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ అనాధలకు స్వెట్టర్ల పంపిణీ

**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** చలికి, ఈదరకు వణికిపోతున్న సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్బర జీవితం గడుపుతున్న అనాధలకు పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్



అండగా నిలిచింది. ఆదివారం ఫుట్ పాత్ లపై ఉన్న వారికి స్వెట్టర్లు, దుస్తులు, ఫుడ్డు ప్యాకెట్లను నిర్వాహకులు అందచేశారు. ప్రభుత్వం స్పందించి ఫుట్ పాత్ లపై ఉన్న వారికి శాశ్వత ఆవాసం కల్పించి, జీవనోపాధి కల్పించాలని ఫౌండేషన్ ఆర్గనైజర్స్ కోరారు. కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ఆర్గనైజర్స్ సంజీవ్ కుమార్, పావని, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు లాభాలు, ప్రజలకు నష్టాలు

**చాడా వెంకటరెడ్డి**

**హుస్నాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దివాలా పేరుతో కార్పొరేట్ సంస్థలకు లాభాలను, ప్రజలకు నష్టాలను పంచుతూ మోసం చేస్తోందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి ఆరోపించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన



మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ దేశంలో ఓ వైపు ఆదానీ ఆస్తులు పెరిగిపోతుంటే, మరోవైపు లక్షల కోట్ల రూపాయలు దివాలా తీసినట్లు కథనాలు వెలువడుతున్నాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అతి తెలివిగా దివాలా పేరుతో ఆదాని అప్పులను మాఫీ చేసి, బ్యాంకులను, ప్రజలను నష్టాలకు గురి చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. దివాలా అనేది బోగస్, మోసం, అబద్ధమని, దీనిపై విజిలెన్స్ చే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. దివాలా పేరుతో కార్పొరేట్ సంస్థల అప్పులను మాఫీ చేయకుండా, వాటి ఆస్తులను జప్తు చేసి రికవరీ చేయాలే కానీ బ్యాంకులను, ప్రజలను నష్టపరిస్తే సహించబోమని హెచ్చరించారు. ఆదానీ ని అదునుగా తీసుకొని మిగతావారు కూడా దివాలా తీస్తారని, దీనికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**జిల్లా ప్రాజెక్ట్ అధికారి డా. నీరజ**

**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** పేదల కంటి చూపు మెరుగుకై వైద్యం, కళ్ళద్దాలు అందించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని హైదరాబాద్ జిల్లా కంటి వెలుగు ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్




నీరజ పేర్కొన్నారు. పద్మారావునగర్ హమాలీ బస్తీలోని కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆమె సందర్శించి, కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ, ప్రజల స్పందన గురించి స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు డాక్టర్లు ప్రశాంతి, మౌనిక, పీహెచ్ఎం జీనత్, ఏఎన్ఎం సరళ కుమారి, డీఈవో స్వర్ణలత, మలేరియా అధికారి ఆర్. శంకర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. సోమవారం మొత్తం 115 మంది శిబిరాన్ని సందర్శించగా, వారికి కంటి పరీక్షలు నిర్వహించి 62 మందికి కళ్ళద్దాలు ఇచ్చినట్లు క్యాంపు ఇంచార్జీ డాక్టర్ ప్రశాంతి తెలిపారు. మరో 18 మందికి అవసరమైన కళ్ళద్దాల కోసం ఇండెంట్ పెట్టామన్నారు.

# విస్తృత స్థాయి సమావేశం

**ఎల్కతుర్తి జనవరి 30 (ప్రజామంటలు):** హుస్నాబాద్ లోని పోతారం క్రాస్ వద్ద శుభం గార్డెన్ లో సోషల్ మీడియా విద్యార్థి యూత్ విస్తృత స్థాయి సమావేశం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అధ్యక్షతన జరుగుచుండగా



ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వొడితల ఇంద్రనీల్ బాబు ముఖ్యఅతిథిగా హాజరవనున్నారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరిన యూత్ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మేకల స్వప్న, బిఆర్ఎస్వి హుస్నాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, వొడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సోషల్ మీడియా విద్యార్థి యూత్ విభాగాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల మున్సిపల్ తాత్కాలిక చేర్మన్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన వైస్ చేర్మన్ గోలి శ్రీనివాస్

# మహాత్మా గాంధీ హత్య ఉదంతంపై వాస్తవాలు

**నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉంది**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

**హైదారాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** జాతిపిత మహాత్మా గాంధీ హత్య ఉదంతంపై వాస్తవాలు నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా మంత్రుల నివాస ప్రాంగణంలోని క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినోద్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరాం గాడ్సే ను పొగుడుతూ బిజెపి సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోందని, మహాత్మా గాంధీ హత్య, వాస్తవ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ హత్య ఘటనను వక్రీకరిస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీని హత్య చేసిన వాస్తవ చరిత్రను నేటి తరానికి తెలుపాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వినోద్ కుమార్ అన్నారు. ఈ విషయంలో ధైర్యంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని, లేకుంటే చెప్పుకున్నోడిదే చరిత్ర అవుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ హత్యతో మతోన్మాద ఉగ్రవాదానికి బీజం పడిందని అన్నారు. రాజ్యాంగం మేరకు మత విశ్వాసం అన్నది వ్యక్తిగతమని, హిందూ, ఇస్లామిక్, క్రైస్తవ మత ఉన్మాదం ప్రమాదకరం అని, ఇలాంటి ఉన్మాదాన్ని తుదముట్టించెందుకు యువత కంకణం కట్టుకోవాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమ కాలంలో గాంధీకి మహాత్మా అనే పేరు నామకరణం జరిగిందని, స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ స్ఫూర్తి గొప్ప మైలురాయి అని వినోద్ కుమార్ తెలిపారు. అయితే గాంధీకి మహాత్మా అని పేరుతో పిలువడానికి బిజెపి నాయకులు ఇష్ట పడటం లేదని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని తొమ్మిది సంవత్సరాల పాటు జైలు జీవితాన్ని అనుభవించిన జవహర్ లాల్ నెహ్రూను కించపరుస్తూ.. బిజెపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది విచారకరమని వినోద్ కుమార్ అన్నారు. ఏ ఒక్క రోజు కూడా స్వాతంత్ర ఉద్యమంలో పాలుపంచుకోకుండా ఉండి.. కనీసం



తొమ్మిది రోజులు కూడా జైలుకు వెళ్లలేని బిజెపి నాయకులు తామే గొప్ప దేశభక్తి ఉన్న నాయకులు మని చెప్పుకోవడం విచారకరమని వినోద్ కుమార్ అన్నారు. ఈ పదేళ్ల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్క ఉక్కు కర్మగారాన్ని గాని, ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును గాని కట్టలేదని, గతంలోని ప్రభుత్వ రంగ సంస్థలే ప్రస్తుతం దేశానికి జీవనాడి అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, భూదాన్ యజ్ఞ సంస్థ రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, తదితరులు కూడా పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

# అహింస, సత్యాగ్రహం గాంధీ మార్గాలు

**మహాత్మాగాంధీ వర్ధంతి**

**హుస్నాబాద్ 30 జనవరి (ప్రజామంటలు):** మహాత్మాగాంధీ వర్ధంతి హుస్నాబాద్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులర్పించడం జరిగినది. హుస్నాబాద్ టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ.... స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ శాంతి అహింస సత్యాగ్రహం సహాయ నిరాకరణ అనే నాలుగు సూత్రాలతో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. అలాగే మహాత్మ గాంధీ గారి ఆలోచనలతో అంబేద్కర్ ఆలోచనలతోనే రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడం జరిగినది. దేశ ప్రజల యొక్క రక్తం చిందొద్దు అని హింస మార్గం వద్దు అహింస శాంతి తోని స్వతంత్రాన్ని సాధించుకుందామని దేశ ప్రజలను ఏకతాటి మీదికి తీసుకొచ్చిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు. హుస్నాబాద్ మున్సిపల్



ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్స్ వల్లపు రాజు, పున్నసది లావణ్య, భూక్య సరోజన, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుల్జా భవాని ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ

**పూలవర్షంతో మంత్రికి ఘనస్వాగతం**


**సికింద్రాబాద్ జనవరి 30 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐడీహెచ్ కాలనీలోని శ్రీతుల్జా భవాని ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ...దేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని, ఆధ్యాత్మికంగా, దేవుళ్ళపై భక్తితో ప్రజలు సుభిక్షంగా ఉండాలని , ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తాను సాయం అందించడానికి సిద్దంగా ఉంటానని పేర్కొన్నారు. మంత్రికి ఆలయ నిర్వాహకులు, స్థానికులు దారిపొడువునా పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు తుల్జా భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుల్జా భవాని ఆలయ అభివృద్ధికి మంత్రి తన సొంత నిధులు కేటాయించడం పట్ల ఆలయ ఫౌండర్, ప్రెసిడెంట్ షెట్ల అంబికా ముదిరాజ్, జనరల్ సెక్రటరీ షెట్ల రజనీష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మారావునగర్ బీ.ఆర్.ఎస్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేశ్, పార్టీ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు,




నాయకులు మహేందర్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వినయ్, వెంకట్, లంబు శ్రీను, రాజు, గజ్జెల శ్రీనివాస్, సురేశ్, వినోద్, దేశపాక శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్‌ల విడుదలకై ప్రజావాణిలో విజ్ఞప్తి

**జగిత్యాల జనవరి 30 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరానికి సంబంధిచిన స్కాలర్షిప్ రూపాయలలో కేవలం సగం మొత్తం మాత్రమే మంజూరు చేసి ట్రెజరీకి పంపినా, జగిత్యాల జిల్లా ట్రెజరీ వారు నిధులను కళాశాలలకు పంపలేదని, వెంటనే నిధుల విడుదలకు తగు చర్యలు తీసుకోవాలని జగిత్యాల కళాశాలల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ని అన్ని జిల్లాల విద్యార్థులకు మరియు కళాశాలలకు 2020 - 21 సంవత్సరానికి చెందిన మొత్తం స్కాలర్షిప్ మంజూరి అయి, విద్యార్థులకు మరియు కళాశాలలకు, చేరినాయి. కానీ కేవలం మన జగిత్యాల జిల్లాలో ఇంతవరకు 2020-21 సంవత్సరానికి చెందిన ఒక్క బీసీ విద్యార్థికి కూడా స్కాలర్షిప్ మొత్తం రాలేదని, ఈ విద్యార్థులు మరో రెండు నెలల్లో డిగ్రీ పూర్తి చేసుకొని వెళ్లి పోతున్నా, వారికి మొదటి సం.స్కాలర్షిప్ లు ఇంతవరకు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నుండి రావాల్సిన 2021-22 మరియు 2022-23 సంవత్సరానికి చెందిన స్కాలర్షిప్ మొత్తాలు కూడా ఇప్పించాలని వీరు కోరారు. ఇందులో



రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, నలందా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, శ్రీ చైతన్య మహిళా కళాశాల తదితరులు ఉన్నారు.

# ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ వచ్చేశాడు

స్టార్ హీరో పవన్ కళ్యాణ్ నటిస్తున్న కొత్త సినిమా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు. ఈ సినిమా



సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, కేఎల్ నారాయణ, బీవీఎస్ఎన్ ప్రసాద్, ఏఎం రత్నం తదితరులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దిల్ రాజు చేతుల మీదుగా దర్శక నిర్మాతలకు స్క్రిప్ట్ అందజేశారు. గ్యాంగ్‌స్టర్ కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రానికి రవి కె చంద్రన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు వహిస్తుండగా..తమన్ సంగీతాన్ని సమకూర్చనున్నారు. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా చిత్ర నిర్మాత స్పందిస్తూ 'ఇవాళ మా సంస్థ నిర్మాణంలో పవన్‌కళ్యాణ్, సుజీత్ కాంబినేషన్ మూవీ ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. త్వరలోనే ఓ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని ఇవ్వబోతున్నాం' అని అన్నారు. ఈ చిత్రంలోని నాయిక సహా ఇతర నటీనటులను త్వరలో ప్రకటించనున్నారు

# ఎట్లయితే గట్లాయే.. (దసరా)

నాని కథానాయకుడిగా నటిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రం 'దసరా' టీజర్‌ను అగ్ర దర్శకుడు యస్.యస్.రాజమౌళి సోమవారం విడుదల చేశారు. ఇందులో మునుపెన్నడూ చూడని విధంగా మాస్ అవతారంలో నాని దర్శనమిచ్చారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మార్చి 30న విడుదలకానుంది. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హీరో నాని మాట్లాడుతూ 'నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన



చిత్రమిది. తెలుగు సినిమాకు నేను ఏం చేశానని ఎప్పుడూ ఆలోచిస్తుండేవాడిని. కానీ గర్వంగా ఈ మాట చెబుతున్నా.. తెలుగు, ఇండియన్ సినిమాకు ఈ ఏడాది నా తరపున పెద్ద కాంట్రిబ్యూషన్‌గా ఈ చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను అందిస్తున్నా. సినిమా విడుదలయ్యాక నేను ఈ మాటలు ఎందుకు చెప్పానో అర్థమవుతుంది. టీజర్ శాంపిల్ మాత్రమే. సినిమా అదిరిపోతుంది' అన్నారు. సింగరేణి నేపథ్య కథాంశంతో రూపొందిస్తున్న ఈ చిత్రంలో నాని..ధరణి అనే గ్రామీణ యువకుడి పాత్రలో కనిపించారు. 'ఈర్లపల్లి..చుట్టూరా బొగ్గు కు ప్పలు..తొంగి చూస్తే కానీ కనిపించని ఊరు..' అంటూ నాని మాటలతో మొదలైన టీజర్ ఆసక్తిని పంచింది. ' ఎట్లయితే గట్లాయే గుండుగుత్తగా లేపేద్దాం' వంటి సంభాషణలు పవర్‌ఫుల్‌గా అనిపించాయి. సింగరేణి సమీప గ్రామం ఈర్లపల్లిలో చోటుచేసుకునే రాజకీయాలు, ఆధిపత్య శక్తులపై సాధారణ యువకుడు ధరణి సాగించే పోరాట నేపథ్య కథాంశమిదని టీజర్ ద్వారా తెలుస్తున్నది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయబోతున్నారు.

# జమునగా తమన్నా

దిగ్గజ నటి స్వర్గీయ జమున బయోపిక్ రూపకల్పనకు సన్నాహాలు జరుగుతున్నాయి. అలనాటి మేటి నటిగా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్న ఈ నాయిక జీవిత కథను తెరకెక్కించేందుకు తమిళ చిత్ర పరిశ్రమ అడుగుముందుకేసింది. జమున పాత్రలో తమన్నాను నాయికగా సంప్రదించారని సమాచారం. ఈ చిత్రంలో నటించేందుకు తమన్నా కూడా ఆసక్తిగా ఉందట. గతంలో కీర్తి సురేష్ సావిత్రి బయోపిక్ 'మహానటి'లో నటించి పేరు తెచ్చుకుంది. దక్షిణాది భాషల్లో విడుదలైన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించింది. మహానటి సావిత్రితో పోల్చుకోదగిన సమకాలీకురాలైన జమున జీవిత కథా చిత్రానికి కూడా మంచి ఆదరణ లభిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. జమున నట జీవితంలో జరిగిన పరిణామాలు, ఆ ఇబ్బందులను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్న తీరు, స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన క్రమం అంతా ఓ సినిమాకు కావాల్సిన నాటకీయతను అందిస్తాయని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. ఇక తమన్నా కెరీర్ చూస్తే తెలుగులో చిరంజీవి సరసన 'భోళా శంకర్', కోలీవుడ్‌లో రజనీతో 'జైలర్' చిత్రాల్లో నటిస్తున్నది. ఇవి కాక ఆమెకు హిందీలో 'భోలే చుడియాన్', మలయాళంలో 'బాంద్రా' సినిమాలున్నాయి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com